యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ఎడిటర్ : వై.కనకరాజు

PUBLISHED FROM
VISAKHAPATNAM

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Website
christavanaadu.weebly.com

₹ : 5

సంపుటి : 12 సంచిక : 3 2017 సెప్టెంబర్ 16-30 పేజీలు : 8

christavanaadu@gmail.com christavanadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu
Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. // సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.

మాస్టర్ క్రిస్‌రాజ్ పాల్ కు



**పుట్టినరోజు శుభాకాంక్షలు**

( 19-09-2017)

'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతుల మనుమడు, బ్రదర్ వై.లీలా రవిరాజు దుర్గా హర్షిత లు తమ కుమారుని పుట్టినరోజు జరుపుకున్న సందర్భాన వారికి మా శుభాకాంక్షలు.. బాబుకి దీవెనలు.

– పాస్టర్లు, క్రైస్తవనాయకులు, స్నేహితులు
మరియు బంధువులు
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు




మానవ చరిత్రలో ఉన్నతంగా జీవించినవారికి అనేక రకాల బిరుదులిచ్చి సత్కరించుట ఆనవాయితి. ఒకసారి ఇవ్వబడిన తరువాత ఇంకొక సారి ఎవరికీ ఇవ్వలేనిది, ఇవ్వలేనటు వంటిదైన అద్వితీయ బిరుదే 'శకపురుషుడు'. అది యేసుకివ్వబడింది. ప్రపంచం ఆమోదించింది. అట్టి శక పురుషుడైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ అనేకులకు ప్రకటించే భాగ్యం క్రైస్తవులైన వారికి దక్కుట దైవ సంకల్పమని మనం భావించాలి. 2లో



తల్లి ప్రియాన్ని కోరుతుంది.
ప్రియంగా మనల్ని చూస్తుంది.
తండ్రి హితాన్ని కోరుతాడు.
ఈ రెండూ కోరేవాడే దేవుడు.
- చినజీయర్



ప్రార్థన అంటే దేవున్ని అడుక్కొనే
సమయం కాదు. అది దేవునితో
మనం సహవాసం చేసే సమయం.
- ఇవాంజిలిస్ట్
పి.ఎస్.రాంబాబు బెంగుళూరు



ఇల్లంటే ఇంట్లో వస్తువులు కాదు!
ఇల్లంటే మనుష్యులు
- కృష్ణ
'గంగమంగ' సినిమాలో

## 'బైబిల్' అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!



మన ప్రభువైన యేసుక్రీస్తు సేవలను హైద్రాబాద్ కేంద్రంగా దేశ విదేశాల్లో జరిగిస్తున్న రెవ.డా.కోట ధనరాజు గారు ఓసారి నే కలిసినప్పుడు నాతో పంచుకొని, నన్నాలోచింపజేసి, నాలోనూ మార్పుచూపే అవకాశమిచ్చిన మాటలే ఇప్పుడు మీకిలా తెలుపుతున్నా! అవేంటో చదివేయండి మరి!! సికింద్రాబాద్‌లోనున్న రెవ.డా.కోట ధనరాజుగారి ఆఫీసుకు ఆయన్ను కలిసేందుకు ఓసారి వెళ్లా. అప్పుడాయన నన్ను ప్రశ్నించినదే గత 'క్రైస్తవనాడు'ల్లో **'బైబిల్ అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!'** అంటూ ప్రశ్న రూపాన పాఠకులకు అందించాం. **(మిగతా 4లో)**

## CBCNC గ్రూపులకు చెక్ చెప్పిన సుప్రీం?!



**2004లో ప్రార్థనాపూర్వకంగా విశాఖలో ప్రారంభించిన రెవ.వి.వి.కె.శర్మ (లేటు)**

❑ సిబిసియన్‌సిలో గ్రూపులు.. ఆస్తులమ్ముకున్న వైనం
❑ ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు నుంచి శ్రీకాకుళం వరకు భూములు అన్యాక్రాంతం
❑ వర్గాలుగా ఏర్పడి దొరికినకాడికి స్థలాలు బంగ్లాలు అమ్ముకున్న నాయకులు
❑ సంవత్సరాల తరబడి కోర్టుల్లో కేసులు
❑ స్కూళ్లలో టీచర్ నియామకాల్లోను వివాదాలు.. సొమ్ము చేసుకున్న నాయకులు? **(మిగతా 5లో)**



**అప్పట్నుంచి ఇప్పటివరకు సహాయసహకారాలంది స్తున్న అధ్యక్షులు రెవ.వి.విజయకుమార్**



**అలుపెరుగని పోరాటంతో ప్రతి విషయం చట్టపరంగా తమకు లభించేట్లు చూసుకున్న కార్యదర్శి టిడియస్ కుమార్**

## విశాఖలో విమోచన పండుగలు (రక్షణ సభలు) !

❑ తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి సభలు కానరావన్న సాక్ష్యం కలిగున్నాయి ❑ వేలాదిగా ఇతర జిల్లాల నుంచి విశ్వాసుల రాక ❑ ఐదురోజులు రాత్రి పగలూ వాక్య సందేశాలు, ప్రార్థనలు ❑ ఐదోరోజు వందలాది మందికి బాప్తిస్మాలు ❑ ఇది ప్రతీయేటా విశాఖలో కనబడే ఆశ్చర్య కార్యక్రమం ❑ ఎటువంటి ప్రలోభాలకు తావులేని సభలు ❑ స్వచ్ఛందంగా భక్తులు పాల్గొని.. దైవారాధనలో మునిగిపోయే దృశ్యాలకు కొదువుండదు

బెతెస్థా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ పరమానందం కుటుంబీకులు ప్రతీయేటా నిర్వహించే 'విమోచన పండుగలు' ఈనెల 26 నుంచి 30 వరకు జరగనున్నాయి. అవకాశమున్న వారు, కులమత బేధం లేకుండా పాల్గొనవచ్చని, తమ విషయాలు ప్రభువుకు తెలుపుకొని తగిన మేలు పొందే అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరుతున్నారు. పాల్గొన్న అందరికోసం మా పాస్టరు గారు, వారి కుటుంబీకులు మరియు ఇతర జిల్లాల నుంచి వచ్చే సేవకులూ ప్రార్థిస్తారని.. ప్రభువే తన కార్యాలను అందరియెడల చేస్తారనీ ఆ సంఘ విశ్వాసులు చెబుతుంటారు.



ప్రతీయేటా జరిగే 'విమోచన పండుగలు (రక్షణ సభలు)' ప్రత్యేకత కలిగి ఉండడమే గాక, విశాఖలోనే కాదుగాని మరే జిల్లాలో ఇలాంటి సభలు జరగడం చూడలేమన్న సాక్ష్యం పొందే విధంగా జరుగుతుంటాయి. ఇది ఆ సంఘస్తులిస్తున్న సాక్ష్యం!

## వాల్తేర్ సెమెట్రీ బోర్డుకు సియం అభయం!

**'క్రైస్తవనాడు' పేపర్లో గత సంచికలో 'చంద్రబాబు వరాలు హుళక్కేనా'?! అని క్రైస్తవ సమాధుల దొడ్డికి సంబంధించిన వార్త ప్రచురించింది. ఎన్నో ఏండ్లనుంచి విశాఖ క్రైస్తవులు సమాధుల దొడ్డి స్థలానికై ప్రయత్నిస్తూనే ఉన్నారు. సియంలు మారుతూనే ఉన్నారు.. బోర్డు వారు సంప్రదిస్తూ వినతి పత్రాలందిస్తూనే ఉన్నారు. కానీ, స్థలం మాత్రం దక్కట్లేదు.**





సియం చంద్రబాబు 2014 సం॥లో మళ్లీ ముఖ్యమంత్రి కాగానే విశాఖకు చాలా ప్రాధాన్యాన్నే ఇస్తు న్నారు. అందువల్ల సమస్యలపై వినతి పత్రాన్ని మరోసారి ఇచ్చారు బోర్డువారు. వెంటనే సియం స్పందించి సమాధులదొడ్డికి స్థలానికై సంబంధిత అధికారులకు ఆర్డరూ వేసారు. ఓ స్థలం ప్రభుత్వమిచ్చింది.. కొన్ని కారణాల వల్ల అదీ బోర్డువారికి దక్కలేదు. ఇంకా ఎన్నో వ్యయ ప్రయాసలు పడ్డాక స్థలం దక్కదని తెలిసి తుదకు ఈనెల పదకొండో తేదీన బోర్డు వారు విశాఖ క్రైస్తవులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. **(మిగతా చివరి పేజీలో)**



### గారడీలకు కాలం చెల్లింది : బ్రదర్ వైకెయార్

క్రైస్తవ్యంలో బోధకుల గారడీలకు కాలం చెల్లిపోయింది. ఇది క్రైస్తవేతరుల్లోను కనబడుతోంది. **(మిగతా చివరి పేజీలో)**



ప్రదీప్ కుమార్ (కృష్ణా జిల్లా) విజయప్రసాద్ రెడ్డి (తూ.గో.జిల్లా)






అది దేవుని ఉచిత కృప మాత్రమే. దాన్ని మనం ఉచితంగానే పొందితిమి.

మానవ చరిత్రను వ్రాయాలంటే ఆయన శకాన్ని బట్టి వ్రాయుట ప్రపంచమంతా తెలుసు. ఆయన కంటే ముందు, ఆయన తరువాత జీవించిన వారిలో లోక ప్రసిద్దులున్ననూ ఎవరికీరాని ఘనత ఆయనకే కలుగుటకు కారణమేంటి అని ఆలోచిస్తే లోకుల కన్నులకు అది ఆశ్చర్యంగా కన్పడొచ్చు. జవాబు దొరకని ప్రశ్నగానే ఉండొచ్చు. మనకైతే పరిశుద్ద గ్రంథం నందు వ్రాయించి, ఆయనను అందరికంటే అధికంగా హెచ్చించి, అట్టి అధికారం దేవుడిచ్చినట్లు లేఖనాలు స్పష్టపరుచుట సుళువుగా గ్రహించగలం. యేసుక్రీస్తు అంతగా ఈ ప్రపంచాధిపత్యం సాధించుటకు కారణం – పరలోకపు తండ్రి మరియు సృష్టికారకుడైన దేవుడేనన్నది మనకున్న బలమైన నమ్మకం.




ప్రపంచాధిపత్యానికై యేసుక్రీస్తు యుద్దాలు చేయలేదు. రక్తపాతాలు సృష్టించలేదు. లోక ప్రసిద్ధిచెందిన వ్యాపార కుటుంబంలోగాని, మహారాజుల కుటుంబంలో గాని జన్మించలేదు. సామాన్యునిగా జన్మించారు. అసామాన్యునిగా జీవించారు. దైవత్వం యెక్క సర్వ పరిపూర్ణతను మానవునిగా తనలో చూపించారు. ఈ లోకాన్ని తన ప్రేమతత్వంతో జయించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు, మరెప్పటికైనను అనేకమైన 'మానవ మనస్సు'లను జయిస్తూనే ఉంటారు. అది ఎవరూ అపలేని ప్రభంజనం. ఈ ప్రపంచం అంతమయ్యే వరకూ ఆయన ప్రేమసామ్రాజ్యం విస్తరిస్తూనే ఉంటుంది. ఈ గెలుపు ఆయన లోకంలో జరిగే ఎటువంటి ఎలక్షన్లలో సాధించినది కాదు. అలా ఎలక్షనేగాని 'శకపురుషుడు' బిరుదుకై పెడితే ఈ లోకం మత యుద్దాలతో ఎప్పుడో అంతమయ్యేదేమో! లోకంలో అనేక మతాలు, ఒకరంటే ఒకరికి పడదు. అలాగే ఏ రెండు దేశాల అభిప్రాయాలు ఏకీభవించవు. ఐక్యరాజ్య సమితి ఉంది, కాని దేశాల మధ్య ఐక్యత కొరవడుతోందన్నది మనకు తెలిసిన నిజం.

ఐక్యత లేని దేశాలు గల ఈ ప్రపంచం యేసు క్రీస్తును గాని, మరెవ్వరినైనా గాని ఎలక్షను ద్వారా శాంతియుతంగా శకపురుషునిగా ఎన్నుకొనుట అసాధ్యమన్నది ఎంతైనా నమ్మదగిందనుటలో ఎటువంటి సందేహమక్కరలేదు. శకపురుషునిగా కొన్ని దేశాలు ఒకరిని, మరికొన్ని దేశాలు ఇంకొకరిని ఎన్నుకోవాలంటూ కోరుట సహజం. అందుకు అవసరమైతే యుద్దాలు చేసేందుకైనా వెనుకాడవన్నదీ నమ్మదగిందే! అందువల్ల ఏ ఒక్కరిని శకపురుషునిగా ప్రపంచమంతా ఒప్పుదన్నది నిజం! కాబట్టి యేసుక్రీస్తు శకపురుషుడుగా గుర్తించబడుటకు కారకుడు సర్వలోకానికి తండ్రియైన పరలోకపు దేవుడని పరిశుద్ద గ్రంథం చదివి గ్రహించిన వారు ఎరుగగలరు. యేసు గురించి పరిశుద్ద గ్రంథ సాక్ష్యం...

**క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానంగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొన లేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్య డుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందు చేతను <u>పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతీవాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతీవాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతీ నామమునకు పై నామమును</u> ఆయనకు అనుగ్రహించెను.** ★

దేవుడు ఆయనను అంతగా హెచ్చించి అధికారమిచ్చినట్లు నేటికి సుమారు 1900 సంవత్సరాల క్రితం వ్రాయబడిన పరిశుద్ద గ్రంథ వాక్యం మీరు చదివారు. దాని నెరవేర్పు ఈనాడు స్పష్టంగా లోకానికి కనబడుతుంది. యేసుక్రీస్తు మాటలు జీవం గలవి. వాటికి మరణం లేదు. ఆయన పలికిన మాటలు..

**యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది.** ★

**నీకుమారుడు నిన్ను మహిమ పరచునట్లు నీ కుమారుని మహిమ పరుచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అను గ్రహించునట్లు సర్వ శరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.** ★

ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, మరణాన్ని జయించిన సజీవుడైన దేవుని కుమారుడని పరిశుద్ద గ్రంథం చదివిన వారికెవరికైననూ సులువుగా అర్థమవుతుంది. దాన్ని బట్టి మరణాన్ని శాసించినవానిగానూ గ్రహించగలం. కాబట్టి ఆయనను అంగీకరించిన మనం కూడా మరణం నుండి జీవానికి దాటి పోదుమని ఆయన మాటను బట్టి నమ్ముతున్నాం. నిత్యజీవానికి అనగా పరలోకపు దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గదర్శులని కూడా పరిశుద్ద గ్రంథం ఆయనను గురించి సాక్ష్యమిస్తుంది. అంతేగాని ఆయన మతస్థాపకులు కారని గ్రహించాలి. ఆయన మతాన్ని స్థాపించలేదు. దేవుని చెంతకు చేరే మార్గాన్ని, దేవుని మహిమను లోకానికి తెలియజేశారు. పరిశుద్ద గ్రంథంలో.. మానవశాస్త్రాలకు ఇప్పటికే అందని ఎన్నో గొప్ప సంగతులు వ్రాయించారు. అవి పరిశోధిస్తున్న ఎందరో ఆయనకు సాక్షులుగా మారి లోకంలో జీవించినపుడు అది దేవుని జ్ఞానమేకాని మానవుని జ్ఞానం కాదని ఒప్పుకొనుట సామాన్యులకు ఆశ్చర్యమే. అట్టి పరిశుద్ద గ్రంథం కలిగిన వారిలో మనము ఉండుట ఎంతో ఆశీర్వాదం. అది క్రీస్తు నందు మనకు కలిగిన ఉచిత కృప మాత్రమే. అదే మనకు భాగ్యము. ఎందుకంటే....

**మనము క్రీస్తు వారము, క్రీస్తు దేవునివాడు.** ★

పరిశుద్దుడైన దేవుడు మానవులకు తన పరిశుద్ద ప్రవక్తల ద్వారా వ్రాయించి ఇచ్చిన గ్రంథమే పరిశుద్ద గ్రంథమని ఈ లోకము నమ్మునట్లు క్రైస్తవులు ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది మత గ్రంథం కాదని, దేవుని జ్ఞాన గ్రంథమని ప్రకటిస్తూ ఆధారాలతో సహా నిరూపించుటకు ప్రతీ క్రైస్తవుడు బద్ధుడై ఉండాలి. అలా నిరూపించుటకు <u>చదివే అవకాశమున్న క్రైస్తవులందరూ పరిశుద్ద గ్రంథాన్ని చదివి, ధ్యానించి, గ్రహించి, అనేకులకు బోధించే వారుగా ఉండాలి. కాలాన్ని బట్టి బోధ మారాలి. బోధ జ్ఞానయుక్తంగా ఉండాలి. అధికారం గల ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన బోధ అధికారం గలదై ఉండాలి. అనేకులకు ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఆయన బోధ అధికారము గలదని వ్రాయబడియున్న పరిశుద్ద గ్రంథ లేఖనం సదా మన హృదయంలో ప్రేరేపిస్తుండాలి.</u>

అనేకుల బోధలు ఇప్పుడెలా ఉంటున్నాయో మనకు తెలిసిందే. అట్టివారు తమ బోధలు ఎంత వేగిరంగా మార్చుకుంటే అంత మంచిదని గ్రహించాలి. మన బోధలు వినేవారికి ఆలోచింపజేసేవిగా ఉండాలి. మన బోధను గూర్చి ఒక్కరు ఆలోచించిననూ మనం క్రీస్తుకు ఒక ఆత్మను సంపాదించిన వారమే అవుతాము. ప్రభువు చిత్తము నెరవేర్చుటలో మన వంతు పని మనం చేసి ముగిద్దాం. పరలోకానందములో పాలు పంచుకుందాం. ఆయన స్థాపించిన పరలోకరాజ్యం శాశ్వతమైనది. ఆ రాజ్య వారసులమై ఈ లోకంలో జీవించుట యేసుక్రీస్తు మనకిచ్చిన గొప్ప భాగ్యం. మన జీవితాంతం ఆ భాగ్యాన్ని కాపాడుకొందాం.

**సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వం శాశ్వతమైనది. అది ఎన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.** ★

దేవుడే మానవ రాజ్యాలకు అధికారి. ఆయనే పరిపాలకుడు. అదే మనకు ఆశీర్వాద కారణమని పరిశుద్ద గ్రంథం బయల్పరుస్తున్న సత్యం మనకెంతో ఆదరణ కల్గిస్తుందనుట నిర్వివాదం.. ఏమంటారు?

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**


**Living Word Theological College**

*Admissions are in progress*



**Contact for more information and for prospectus at office :**
**# 101, YMCA Complex, S.D. Road, Secunderabad - 3. T.S.**
**040-27804433**
***Director : Dr.Dhana Raju Kota***

# పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో – "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం

– బ్రదర్ వైకెయార్

## సత్య ఘోష!

- సేవకివ్వబడింది ఆస్తులుగా మార్చితే.. కుటుంబమే నశిస్తుంది! ఆత్మల సంపాదనకై సువార్తకు ఖర్చుచేస్తే కుటుంబం అనేకులకు ఆశీర్వాదంగా ఉంటుంది.
- నాటి సేవలో అపొస్తలులు.. నడిచే దేవాలయాలు! నేటి సేవలో అనేకులు నశించే దెయ్యాలు!!
- అనేకమంది సేవకుల్లో బైబిలుకిచ్చే సమయం తక్కువ! అడుక్కోడానికిచ్చే సమయం మాత్రం ఎక్కువ!!
- బైబిలు ద్వారా క్రీస్తును మరింత ఎరిగేందుకు సమయమే ఉండదు.. విదేశీయులను వెతికేందుకు, భ్రమపరచి దోచుకునేందుకు సమయాసందర్భాలే ఉండవు.
- వాక్యాసక్తి కనబర్చరెందులో... ధనాసక్తి కన్పరుస్తారన్నింట్లో!!

బ్రదర్ వైకెయార్

# ...పరీక్షించుకో! ధనం కోసమా లేక దైవం కోసమా?!

<u>ధనంకోసం :</u> ఆయాచితంగా సహకరించమనుట లేక మరే విధంగానైనా ధన సంపాధనకై ప్రయాసపడుట ఈ కోవకు చెందేవి.

<u>దైవం కోసం :</u> వాక్యాన్ని మరింత ఎరుగుట. వాక్యంలో బలపడేందుకు ప్రశ్నలు, సందేహాలు నివృత్తి చేసుకొనుట. సువార్త చెప్పేందుకు ఆయత్తపడుట ఈ కోవకు చెందేవి.

(పై రెండు అంశాలకు చెందేవి ఇంకా ఉన్నాయి. టూకీగా ఇచ్చాం)

**ఇతరులను, క్రైస్తవులను మీ ఫోన్ ద్వారా పలుకరించేది లేక దర్శించేది ధనం కోసమా లేక దైవం కోసమా?!**

**ఇప్పుడాలోచించండి! సరిచూచుకోండి!! సరిచేసుకోండి!!!**

**మీరు దేనికోసం ఇతరులతో, సహోదరులతో టచ్‌లో ఉంటున్నారో! సంప్రదిస్తున్నారో!**

ఇచ్చిపుచ్చుకొనుట తప్పుకాదు. ముందు ఇవ్వండి. ఆ తర్వాత అడగండి.. పొందండి.




## భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!

**విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!**

**వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్**

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# వృద్ధాశ్రమాలెక్కడో లేవు!

**ప**దేండ్ల క్రిందట వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు ఊర్లకు చివర్లో.. ఏ మూలనో కనబడేవి. ప్రజలు తమ ఇండ్లలో జరిగే వేడుకలను ఆ చోట్లకెళ్లి వారితో జరుపుకునేవారు. నేడు అందుకు భిన్నంగా కనబడుతోంది! ఎన్నో ఇళు వృద్ధాశ్రమాల్లా కనబడుతున్నాయన్న చర్చలు జరుగుతు విస్మయానికి గురిచేస్తున్నాయి. పెద్ద చదువులతో ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు తలిదండ్రులను విడిచి విదేశాలకెళ్తున్నారు. వారు వారి పిల్లలు ఇక్కడికి ఎప్పుడొస్తారో.. ఇక్కడున్న వారి తలిదండ్రులు తెలియదు. కొందరు పిల్లలు తమ పిల్లలతో రెండేండ్లకో మూడేండ్లకో లేక ఇంకా ఎక్కువ సంవత్సరాలు గడిచిన తర్వాతో వస్తే వస్తారు లేకుంటే రారు. ఇక్కడేమో వారి తలిదండ్రులకు వయసుమీదపడి బ్రతుకు జీవుడా అని దినాలను లెక్కిస్తూ బతికేస్తుంటారు. వీరికి దూరాన ఉన్న పిల్లలు, మనుమలు, మనుమరాండ్రు ఎండమావులే! క్రైస్తవుల్లో చాలా కుటుంబాల్లో కనబడే నిజమిది. క్రైస్తవ కుటుంబాలు చూపే మాదిరి ఇలా ఉంటే ఎలా అంటున్న వారూ ఎక్కువగానే ఉన్నారు. ఇదేనా వారి చదువులు వారికి నేర్పింది? తలిదండ్రులు తమ పిల్లల చదువులు, తదుపరి చేసే ఉన్నతోద్యోగాలపైనే లక్ష్యంతో వారిని పెంచితే జరిగే పరిణామాలు ఇలానే ఉండగలవని హెచ్చరిస్తుంటారు దైవజనులు. కుటుంబం అంతా కలసి భోజనం బల్ల చుట్టూ కూర్చొని భోంచేయాలి అంటుంది దేవుని వాక్యం. తలిదండ్రులు దాన్ని గ్రహింపక, చిననాటి నుంచే బిడ్డలకు అది నేర్పక, నేర్పేందుకు తాము నేర్చుకోక, వాక్య భావాన్ని గ్రహింపక గొప్పలకోసం వెంపర్లాడే వారందరి పరిస్థితులు అలానే ఉండకమానవని హెచ్చరిస్తున్న దైవజనుల మాట చెవిన పెట్టాలి. లేకుంటే వృద్ధాశ్రమం ఎక్కడో లేదు.. మా ఇల్లే ఓ వృద్ధాశ్రమమైంది అనే పరిస్థితి అట్టివారందరికి దాపురిస్తుంది. తలిదండ్రులూ, మీ బిడ్డల పెంపక విషయంలో దేవుని వాక్యాన్ని నెరవేర్చండి అంటున్న దైవజనులమాట వినుట శ్రేయస్కరం! వింటే – **'నీ భోజనపు బల్ల చుట్టు నీ పిల్లలు ఒలీవ మొక్కలవలెనుందురు'** అన్న దేవుని మాట నెరవేర్పును చూడగలం. ఏమంటారు? ఈ వాక్యం అన్ని కుటుంబాల్లోను నెరవేరాలని ప్రార్థిద్దాం.. అందుకు తగ్గట్లు జీవించేందుకు ప్రయత్నిద్దాం.. ప్రయత్నిస్తే సహాయం చేస్తూ జీవించేట్లు చేయగల దేవున్నే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**దే**వుడు నరులను తల్లి గర్భంలో నిర్మించిన విధానంలో మరో అద్భుత కోణం ఏంటంటే పుట్టబోయే పిల్లలు ఏం అవుతారోనన్న విషయాన్ని చెప్పడం. ఆ వచనాలు మనం పరిశుద్ధ గ్రంథమందు చూడగలం.

**గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని.** ★

యిర్మియా ఇంకా భూమ్మీద జన్మిచలేదు. పుట్టకముందే పుట్టబోయేవాడు ఏం అవుతాడో దేవుడు చెప్తున్నారంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంది. అలాగే యేసుక్రీస్తు వారు పుట్టకమునుపే కన్యకయైన మరియ యొద్దకు దేవదూత వచ్చి నీ గర్భంలో పుట్టబోయే వాడు దేవుని కుమారుడును మరియు లోక రక్షకునిగా గుర్తింపబడతాడని చెప్పబడినట్లు మనం పరిశుద్ధ గ్రంథంలో చూడగలం.

**ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.** ★

**దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.** ★

మన జీవితాల్లో పితరుల నుండి మన వరకు ఇలా ఎవరైనా ఎవరికైనా కనబడి చెప్పారా? అంటే చెప్పలేదనే అంటారందరూ. ఎందుకంటే పుడుతున్న పిల్లలు ఖచ్చితంగా ఏం అవుతారో చెప్పలేకపోతున్న రోజుల్లో మనం ఉన్నాం. పుట్టబోయే వాడు డాక్టరా, ఇంజినీరా, యాక్టరా లేక దేశద్రోహానన్నది ఊహించలేం. మరి అప్పటి కాలంలో దేవుడు అంత ఖచ్చితంగా ఎందుకలా చెప్పారో గ్రహించాలి. ఇతను ఫలనా ప్రవక్తని, ఇతను రక్షకుడని దేవుడు చెప్పినట్లు పరిశుద్ధ గ్రంథంలో చదువుతున్నాం. ఆ కాలంలో చెప్పినట్లు ఇప్పుడెందుకు చెప్పట్లేదన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగానే కన్పడుతోంది. ఈ విషయమై ఇప్పట్లో దేవుడెందుకు చెప్పట్లేదని ఆలోచిస్తే ఈ విషయం అవగాహనకొస్తుంది. అదేదనగా.. ఆ విధంగా ఇప్పట్లో మనకోసం మన తల్లిదండ్రులకు దేవుడు ఎవరితోనైనా తెలియజేస్తే, దేవుని మరిచి, తెలియజేసేందుకు దేవుడు వాడుకొన్న వ్యక్తిని పూజించ మొదలుపెట్టుట ఖాయం. తద్వారా దేవునికి రావాల్సిన మహిమను మనుష్యులే పొందుతారు. ఇది దైవ చిత్త వ్యతిరేకం. ఆనాడైతే దేవుని దగ్గరనుండి తమ యొద్దకు కబురు తీసుకువచ్చిన దేవదూతలను వారు పూజించక కబురు పంపిన దేవుని మాత్రమే వారు ఘనపర్చారు, మహిమపర్చారు, పూజించారు. దేవునికి అందవలసినది దేవునికే చెందాలి. అందుకే తన పరిశుద్ధ గ్రంథంలో.....

**నా మహిమను నేను ఎవనికిని ఇచ్చువాడను కాను.** ★

ఇక్కడ ఇంకోవిషయం తెలుసుకోవాలి మనం. పుట్టిన బిడ్డ ముందుగానే ఫలనా పనిలో అభివృద్ధి చెందుతుందని మనకు తెలిస్తే.. ఇక ఆ బిడ్డ బాగోగులు పట్టించుకుంటామన్నది సందేహమే. ఆ బిడ్డ ఎలా తిరిగినా చివరకు అభివృద్ధి చెందుతారని దేవుని యొద్దనుండి వర్తమానం వచ్చింది కాబట్టి ఆ బిడ్డ తప్పనిసరిగా అభివృద్ధి చెందుతారనే భరోసా మనకు వచ్చేస్తుంది. భవిష్యత్తులో ఆ బిడ్డ ఏం అవుతారో తెలియకపోతే ఆబిడ్డని జాగ్రత్తగా పెంచుటయేకాక అవసరమైన ప్రతి దానిని అందించి బహు ప్రియముగా చూసుకుంటాం.

ఇక ముందు చెప్పబడిన యిర్మియా, యేసుక్రీస్తు మొదలగు వారి జీవితాలు లోకానికి మేలుకరంగా దేవునికి మహిమార్థంగా ఉంటాయి కాబట్టే భవిష్యత్తు ఎరిగిన దేవుడు వారు పుట్టుకమునుపే ఆ వర్తమానాలు వారి తల్లిదండ్రుల యొద్దకు పంపారని గ్రహించాలి. ఎందుకంటే వారి తల్లిదండ్రులు దేవుని యందలి భయము, లేఖనాలను హృదయాల్లో భద్రపరుచుకొనే జీవితం గలవారు. కాబట్టే వారి యొద్దకు దేవుని వర్తమానం తీసుకొచ్చిన దూతలను వారు పూజించలేదు. ఇది చాలా ప్రాముఖ్యమైన సంగతి. ఎందుకంటే నేడు ఎందరో అబద్ధబోధకుల్ని, సన్యాసుల్ని, స్వాముల్ని పూజించుట చూస్తున్నాం. ఏ వ్యక్తీ లేక దేవుడు పంపిన ఏ దూతయైనా పూజార్హులు కారు. దేవుడొక్కడే పూజార్హుడని పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి మనం గ్రహిస్తూ ఆచరిస్తున్నాం. అలా దేవుని మహిమను తెలుసుకొనే వారు నేటి దినాల్లో బహు కొద్ది మందే కన్పడుతుంటారు. దేవుని చిత్తాన్ని గ్రహిస్తూ పుడుతున్న పిల్లలను ఎంతో జాగ్రత్తగా దేవునిలో పెంచాలే తప్ప లోకంలో కాదని గుర్తెరగాలి.

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513**

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513


**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-30 సెప్టెంబర్ 2017

# పితరులు నేర్పిన పాఠాలు

చరిత్ర పుటలను తిరగవేయగలిగితే ఇశ్రాయేలు ప్రజల మధ్య అద్భుత క్రియలను జరిగించింది దేవుడేనని రుజువు పరచబడినది.

దేవుడు ఎటువంటి కార్యములు చేయగలవాడో ఇశ్రాయేలీయులకు తెలియపరచడంలో గల దేవుని ఉద్దేశ్యమేదనగా ఈ విషయం తరము నుండి తరతరములకు వారు తెలియజేయాలనునదియే. ఒక తరము వారు దీనిని ఎరిగి లేక కొన్ని తరాలవరకు ఇది తెలుసుకొని తరువాత మరిచిపోవాలని కాదు గాని ప్రతి తరము వారు ఈ విషయమును ఎరిగియుండాలనునది దేవుని యొక్క అబీష్టమని కీర్తనాకారుడైన ఆసాపు కీర్తన 78లో తెలియజేస్తున్నాడు. ఇక్కడ ఒకసారి ఆసాపును గురించి వివరములు తెలుసుకొని ముందుకు వెళదాం. "ఆసాపు" అను మాటకు అర్థం "సేకరించువాడు". ఇతడు ఒక లేవీయుడు. యెహోవా మందిరమందు సంగీత సేవకొరకు దావీదు నియమించిన వారిలో "ఆసాపు" కూడా ఒక వ్యక్తియని 1 దినవృత్తాంతముల గ్రంథం 6వ వచనములో చూడగలం. అలాగే 2వ దిన.వృ. 29వ అధ్యాయం 30వ వచనం చూచినట్లయితే అతడు దీర్ఘదర్శియును, కీర్తనలు రచించువానిగాను ఉండుట గమనించగలము. (హిజ్కియా రాజ్యపాలనా కాలంలో రాజ ఉద్యానవలన సంరక్షకుడుగా ఉండెడివాడు - దాస్తావేజులు వ్రాయువాడు - 18:18)


బిషప్.ఎం.ఎ.పాల్

77వ కీర్తన 1-3 వచనాలలో "నా ఆపత్కాలమందు నేను ప్రభువును వెదకితిని, రాత్రివేళ నా చెయ్యి వెనుకకు తీయకుండా దాచబడి యున్నది. నా ప్రాణము ఓదార్పు పొందనొల్లక యున్నది. దేవుని జ్ఞాపకము చేసికొనినప్పుడు నేను నిట్టూర్పు విడుచు చున్నాను. నేను ధ్యానించునపుడు నా ఆత్మ కృంగిపోవుచున్నది, నీవు నా కన్నులు మూతపడనీయవు, నేను కలవరపడుచూ మాటలాడలేకయున్నాను" అన్న వాక్యములో ఇతడెంత మనో వ్యాకులత చెందియున్నాడో గ్రహించగలం.

"తొల్లిటి దినములను, పూర్వకాల సంవత్సరములను నేను మనస్సునకు తెచ్చుకొందును నేను పాడిన పాట రాత్రియందు జ్ఞాపకము చేసుకొందును. హృదయమున ధ్యానించు కొందును. దేవా, నా ఆత్మ నీ తీర్పు మార్గము శ్రద్ధగా వెదికెను" (కీర్తన 77:5,6). భారభరితమైన హృదయం కలిగియున్న కీర్తనా కారుడైన ఆసాపు ఎవరి దగ్గరనుండీ ఆదరణ పొందుటకు ఇష్టపడలేదు గాని, దేవుడు ఆయా సమయాలలో తన పితరుల కొరకు చేసిన అద్భుతకార్యములను తన అంతరంగమందు జ్ఞాపకము చేసుకొని తన గతాను భవములో ఆయా కాలము లయందు, సమయము లందు తన అనుభవ ములను జాగ్రత్తగా నెమరువేసుకొని ఆద రణను పొందుటను గమనించగలము. కీర్తనాకారుడైన ఆసాపు అద్భుతాలను గూర్చి దివారాత్రలు తలంచుకుంటూ రాత్రి సమయములందు కీర్తనలు రచించి పాడేవాడు.

దేవుడు చేసిన అద్భుత కార్యములను బట్టి ఆయన ఎంతటి బలవంతుడో తెలుసుకొని వాటిని దాచిపెట్టకుండా తరతరములకూ తెలియజేయబడు చుండుటకు గాను హృదయంతరంగమందు గొప్ప భారము కలిగి స్తుతిచెల్లించుట యందు నిమగ్నమై యున్నవాడు.

"నా జనులారా! నా బోధకు చెవియొగ్గుడి. నా నోటి మాటకు చెవి యొగ్గుడి. నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను. మాకు తెలిసిన సంగతులను, మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను. యెహోవా స్తోత్రార్హక్రియలను ఆయన బలమును ఆయన చెసిన ఆశ్చర్యకార్యములను దాచకుండా వాటిని వారి పిల్లలకు మేము చెపెదము. రాబోవు తరములో పుట్టబోవు పిల్లలు దానినెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును, మీరునూ దేవునియందు నిరీక్షణగలవారై దేవుని క్రియలను మరువకయుండి, యదార్థహృదయులు కాక, దేవుని విషయమై స్థిరమైన మనస్సు లేనివారై తమ పితరులవలె తిరుగబడకయు, మూర్ఖతయు, తిరుగుబాటునుగల, ఆ తరమును పోలియుండకయు వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును, ఆయన యాకోబు సంతతికి శాశనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము అనుగ్రహించెను. మన పితరులు తమ పుత్రులను దానిని తెలుపవలెనని వారికాజ్ఞాపించెను" (కీర్తన 78:1-8)

దేవుని ఇశ్రాయేలు దేశమందు తన పితరులకు ఏమి ఆజ్ఞాపనించాడో, దాని కొరకు సాక్షిగా యుండుటకు యాకోబును స్థిరపరిచాడు. అదేమిటంటే "వారి పిల్లలకు తెలియజేయుట" (నీవు నీ యింట కూర్చుండునపుడు, త్రోవను నడుచునపుడును, పండుకొనునపుడు, లేచునపుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి... ద్వితీ. 11:19). ఈ అరణ్యములో దేవుడు భోజనము సిద్ధపరచగలడాయనుచూ వారు దేవునికి విరోధముగా మాటలాడిరి. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను. ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసము సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి. యెహోవా ఈ మాట విని కోపగించెను. యాకోబు సంతతిని హరించివేయుటకు కోపము పుట్టెను (కీర్తన 78:19-21). దీనికి కారణం ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు ఏమి చేశారో మరిచిపోయారు? బండలో నంఉడి ఆయన నీటి కాలువలను రప్పించెను. నదులవలె నీళ్ళు ప్రవహింపజేసెను. అయినను వారు ఆయనకు విరోధముగా ఇంకను పాపము చేయుచునే వచ్చిరి. అడవిలో మహోన్నతుని మీద తిరుగబడిరి. వారు తమ ఆశకొలది ఆహారమునడుగుచూ తమ హృదయములలో దేవుని శోధించిరి" (కీర్తన 78:11-18)

ఇశ్రాయేలు జనాంగమును బానిసత్వపు కోరల నుండి విమోచించుటకు వినియోగించిన దేవుని విధానము అద్భుతమైనది. 400 సంవత్సరముల బానిసత్యము నుండి వారిని విమోచించుటకు దేవుడు ఏయే అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేసియున్నాడో అవి తరతరములకూ తెలియజేయబడాలి. వాటియందొక కార్యమేదనగా ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చి, వాటి మధ్య ఆరిన నేలను చేసి, దానిగుండా ఇశ్రాయేలు ప్రజలను శత్రువుల చేతినుండి బయటికి రప్పించి, శతృశేషం లేకుండా ఆ సముద్రంలోనే హతమార్చుట. ఎంత అద్భుతం? ఇది దేవునికే సాధ్యం.

40 సంవత్సరములు అరణ్య ప్రయాణంలో లక్షలాది ప్రజలకు సమృద్ధియైన ఆహారం. జలమును ఇచ్చుచూ ఆయనే స్వయంగా వారి అవసములను తీర్చువానిగా మారిపోవడం. ఎంత ఆశ్చర్యం?

ఇటువంటి అద్భుత, ఆశ్చర్య క్రియలను మరచిపోతే వచ్చే నష్టం. " యెహోవా కార్యములను వారు లక్ష్యపెట్టరు. ఆయన హస్తకృత్యములను వారు లక్ష్యపెట్టరు. కావున ఆయన వారిని వృద్ధిపరచక నిర్మూలనము చెయును" (కీర్తన 28:5)

"మాకు తెలిసిన సంగతులను మా పితరులు మాకు వివరించన సంగతులను చెప్పెదను" (కీర్తన 78:3) అనే ఆసాపు వంటి హృదయం కలిగిన వారు దేవునికి కావాలి. అలాకాకుండా చెడుతనము చేయుచూ, హృదయ కాఠిన్యము కలిగిన వారిగా యుండుట వలన అనేకమంది వారి బిడ్డల యొక్క భవిష్యత్తునకు నాశనకారకులుగా మారుతున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పుము, వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు" (సామెతలు 22:6)

యేసుక్రీస్తు ప్రభువు నీ జీవితంలో చేసిన అద్భుతం నిన్ను రక్షించి రూపాంతరపరచుచుండడం. ఈ అనుభవాలను నీలోనే దాచుకొనకుండా అనేకులతో పంచుకుంటూ ముందుకు సాగాలి. ఆగిపోకూడదు. ఆమేన్!

కనుక రాబోవు తరములవారిని సత్యమునందు స్థిరపచుట యందు శ్రద్ధవహించవలసిన బాధ్యత మనై ఉన్నది. దీని మూలముగా రానైయున్న తరములు అభివృద్ధి, ఆశీర్వాదము, అభ్యుదయములను వారి స్వంతం చేసుకొని వాటిని అనేక తరాలకు పంచిపెట్టుటలో భాగస్వాములు కాగలరు.

## 'బైబిల్' అంటున్నారు అనేకులు!

# ఈ పిలుపు తప్పుకాదా?!

(మొదటిపేజీ తరువాయి) అది మమ్మల్నేగాక మరెందర్నో ఆలోచింపజేసే విధంగా ఉందని మాకనేకులు తెలిపారు. దాన్నే హెడ్డింగ్‌గా పెట్టి ఈ 'క్రైస్తవనాడు'లో అందుకు సంబంధించిన వివరణ ఇస్తున్నాం.

డా.కోట ధనరాజు గారిని ఆయన ఆఫీసులో కలిసినప్పుడు ఆయన నన్నిలా ప్రశ్నించారు - బ్రదర్ మనలో అత్యధికులు 'బైబిల్' అంటున్నారు. ఈ పిలుపు తప్పుకాదా? చెప్పండన్నారు! జవాబు చెప్పేందుకు కాస్త సంకోచించా! అందు క్కారణం - అడిగిన వారు వాక్యంలో లోతైన సంగతలు ఎరిగినవారు, అనుభవజ్ఞులు. ఏం బ్రదర్ అని ఆయన మళ్లీ అడిగారు. ఇక నాకు తప్పలేదు. సార్ మీరన్నారంటే అందులో విశేషముంటుంది అదేదో నాకు చెబితే 'క్రైస్తవనాడు' ద్వారా మరెందరికో చేరుతుంది. చెప్పేయండి సార్ అన్నా!



'బైబిల్' - అంటే పుస్తకాలు లేక కొన్ని పుస్తకాల సంకలనం అని మనకు తెలుసు. మరి మన చేతుల్లోనున్నది అలాంటిదేనా? కాదు కదా! ఇది 'పరిశుద్ధ పుస్తకాల సంకలనం'. అందుకు అక్షర సాక్ష్యమే ప్రతి ఇంగ్లీషు దానిపై 'హోలి బైబిల్' అని, తెలుగు దానిపై 'పరిశుద్ధ గ్రంథము' అనీ మనం చదివే దేవుని గ్రంథంపై ఉంటుంది. ఒట్టి బైబిల్ అనుండదు. మనం తెలియకుండానో లేక తెలిసో 'హోలి' అనే గొప్పదనాన్ని తొలగించేస్తున్నాం. తెలుగులోనైతే 'పరిశుద్ధ' పదాన్ని తొలగించేస్తున్నాం. పరిశుద్ధతే లేనప్పుడు దానికుండే విలువేంటి? ఆలోచించండన్నారు డా.కోట ధనరాజు గారు.

దేవుడు తగు జాగ్రత్త తీసుకొని మనకు ఆయన్ని తెలిపే గ్రంథాన్ని ఇచ్చినప్పుడు తన పరిశుద్ధతను గుర్తుచేస్తూ 'హోలి లేక పరిశుద్ధ' అని తెలుగు ఇంగ్లీషులోనే గాక అన్ని భాషల్లోను ముద్రించేట్లు చేసారు. అంత జాగ్రత్తగా, కచ్చితత్వంతో దేవుడు మనకిస్తే మనం ఏకంగా 'పరిశుద్ధత' తెలిపే పదాన్నే తొలగించి కేవలం 'బైబిల్' అంటున్నాం. అలా ప్రచారం జరిగేందుకు మనవంతు సహాయం మనమే చేస్తున్నాము కదా! ఇది మారాలి బ్రదర్ అన్నారాయన. ఎవరెలా అనుకున్నా పర్వాలేదు. కనీసం మనమైనా 'హోలి బైబిల్' అనే మాట్లాడుదాం. తెలుగులో చెప్పేటప్పుడు 'పరిశుద్ధ గ్రంథము' అనే చెబుదాం. ఏమంటారు? అన్నారు డా.కోట ధనరాజు.

నాకేమో చాలా బాధ కలిగింది. చిన్న విషయంలా కనబడినా దానిలోనున్న భావం నన్ను చాలా బాధకు గురిచేసింది. అప్పటిదాకా 'పరిశుద్ధ' పదాన్ని మనమే తొలగించి మాట్లాడుతున్నామన్న సంగతి స్ఫురణకేరాలేదు. అందుకు ఎంతో సిగ్గనిపించింది. సరిచేసుకుంటా సార్! ఇకపై నా రాతల్లో, మాటల్లో 'పరిశుద్ధ గ్రంథము' అని లేక 'హోలి బైబిల్' అని వచ్చేట్లు చూసుకుంటా అన్నాను. అన్నట్లే గత కొన్ని నెలలుగా 'క్రైస్తవనాడు'లో 'పరిశుద్ధ గ్రంథము లేక హోలి బైబిల్' అని రాస్తున్నాం. కావాలంటే పాఠకులు గమనించుకోవచ్చు. అలాగే, 'క్రైస్తవనాడు'ల్లో ఇంతకు ముందిచ్చిన ఆర్టికల్స్ మరలా మరోసారిస్తున్నప్పుడు కూడా వాటిలో గతంలోనున్న 'బైబిల్' పదాలకు ముందు 'హోలి' జోడిస్తూ ప్రచురిస్తున్నాం. తెలుగులో 'పరిశుద్ధ గ్రంథము' అని వ్రాస్తూ మాలో మార్పు పాఠకులకు కనిపింపజేస్తున్నాం.

ప్రభువునందు ప్రియులకు!

ఇంతవరకూ మీరు చదివిందాంట్లోనున్న భావాన్ని గ్రహించారనే నమ్ముతున్నా! అవును మీలోను అనేకులు ఇన్నాళ్లూ 'పరిశుద్ధ' లేక 'హోలి' పదాల్ని తొలగించి మాట్లాడారేమో! వాటిని తొలగించడం చిన్నదిగా భావించకండి. పరిశుద్ధతన్నది దేవునికి సంబంధించినది. దేవుడు పరిశుద్ధుడు అని 'పరిశుద్ధగ్రంథం' సాక్ష్యమిస్తోంది. కాబట్టి మనం చదువుతున్న గ్రంథం ఏ పేరున పరిచయమై మనకివ్వబడిందో ఆ పేరునే ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు చెబుదాం.. వ్రాసేటప్పుడు అలానే వ్రాద్దాం. అది దేవుడిచ్చిన పేరుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవునో కాదో ఆలోచించాలి!

ఏ పుస్తకాన్నైనా దానిపైనున్న పేరుతోనే సంభోధిస్తుంటాం. ఇతరులకు పరిచయం చేస్తుంటాం. అదేం విచిత్రమోగాని 'పరిశుద్ధ గ్రంథము' విషయంలో మాత్రం అది జరగట్లేదన్నది నిఖార్సైన నిజం. ఇంగ్లీషు వాడుక భాషలా మనకు మారడం వల్ల తెలుగువారమైన మనం కూడా 'బైబిల్' అనే అంటున్నాం. 'హోలి' అన్న గొప్పపదాన్ని నిర్ధాక్షిణ్యంగా తీసేస్తున్నాం. అలావాటులో పొరపాటుగా జరుగుతున్న ఘోరమైన తప్పు అది. గమనించలేకున్నాం. ఇకపైనైనా 'హోలి' ని తీసివేయక జతచేస్తూ మహోన్నతుడైన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని సంపూర్ణంగా తెలిపే మన చేతుల్లోనున్న గ్రంథాన్ని 'హోలి బైబిల్ లేక పరిశుద్ధ గ్రంథము' అనే పలుకుదాం.. ఇతరులకు చెబుదాం.. మనం వ్రాసేటప్పుడు అదే క్రమాన్ని పాటిద్దాం.

మనం 'హోలి' పదాన్ని తీసివేసి మాట్లాడడం చూస్తుంటే 'హోలి లేక పరిశుద్ధ' విషయంలో మనం సాతాను తంత్రంలో పడిపోయామేమోనని అనిపిస్తోంది.. ఆలోచించాలి! ఇలాంటి అనేక విషయాల్లో తప్పిపోవుట మనలో అనేకుల్లో కనబడుతోంది. 'పరిశుద్ధ గ్రంథం'లో చాలా విషయాలు దైవాలోచనలోగల భావాన్ని ఒకలా తెలుపుతుంటే వాటిని మరోలా అర్థం చేసుకొంటూ బోధిస్తూ తప్పిపోతున్నవారెందరో ఉన్నారని 'పరిశుద్ధ గ్రంథం'లో పట్టున్నవారు చెబుతూనే ఉన్నారు. అటువంటి విషయాల్ని వీలున్నంత మట్టుకు అందరికీ తెలియజేస్తూనే ఉన్నాం.. ఉంటాం. ఇటువంటివి మీ దృష్టికి ఏమొచ్చినా వాటిని మాకు తెలపండి. తద్వారా మరనేకులకు తెలియజేసేవారు మీరే అవుతారు. ఏమంటారు? - **బ్రదర్ వైకెయార్ (హోలి బైబ్లిసిస్ట్)**



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఏ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

## CBCNC గ్రూపులకు చెక్ చెప్పిన సుప్రీం?!


(మొదటి పేజీ తరువాయి) సిబిసియన్‌సి ఆస్తులపై ఎన్నో వివాదాలున్నాయి. ఎవరికి వారే తమదే అసలైన గ్రూపంటూ రుబాబు చెలాయించే నాయకులకు సిబిసియన్‌సిలో కొదవేలేదు. ఇక విశాఖలోనైతే సిబిసియన్‌సి ఆస్తుల్ని వివిధ వ్యక్తులకు అమ్ముకుని కోట్లు దండుకున్న వారూ ఉన్నారన్నది బహిరంగ రహస్యమే. అనేక వివాదాలకు ఆలవాలమైన సిబిసియన్‌సిలో ఓ గ్రూపు వారిని ఈ ఆగస్టు 16వ తేదీన సుప్రీంకోర్టు అధికారికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. దానిపై వివరాలకు ప్రయత్నిస్తే తెలిసిన వాటిలో కొన్నిలా ఉన్నాయి.

2004 సం॥లో విశాఖ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఓ సమావేశంతో మా పోరాటం ప్రారంభమైంది.. ఈ సంవత్సరం అది ఫలించిందని సిబిసియన్‌సిలో ఓ వర్గంవారంటున్నారు.

సిబిసియన్‌సిలో పెద్దాయనగా గుర్తింపునొంది, ప్రభువునందు నిద్రించిన రెవ.వింజమూరి శర్మ (బొబ్బిలి) ప్రార్థనతో 2004లో విశాఖలో ప్రారంభమైన పోరాటానికి ప్రభువిచ్చిన విజయమిది అని ఆ గ్రూపు నాయకులు సంతోషంగా చెప్పుకుంటున్నారు. పెద్దాయన శర్మ ప్రార్థనతో ప్రారంభమై వారి కుమారుడు ప్రస్తుత మా అధ్యక్షులైన రెవ.వి.విజయకుమార్ సహకారం, నాటి నుంచి నేటి వరకు కోర్టు తదితర విషయాల్లో అలుపెరుగక తిరుగుతూ పోరాడిన మా టిడియస్ కుమార్‌ల అకుంఠిత దీక్షకు లభించిన ప్రభువు కృపే ఈ విజయకారణమన్న సంతోషాన్ని వారు వ్యక్త పరుస్తున్నారు.

సుప్రీం కోర్టు ఉత్తర్వులు తమకెంతో బలాన్నిచ్చాయని, ఆ ఉత్సాహంతో బాప్టిస్ట్ సంఘాల బలోపేతానికై కృషి చేస్తామంటున్నారు టిడియస్ కుమార్ తదితరులు. అలాగే బాప్టిస్ట్ స్కూళ్లలో టీచర్ నియామకాల్లో జరిగిన అక్రమాలపైనా దృష్టి పెడతామంటున్నారు. అన్నీ ఓ క్రమప్రకారం చేసుకొంటూ ముందుకు సాగుతామంటున్నారు వారు. అందుకోసమే తాము సమావేశాలు జరుపుతుంటున్నా మనీ తెలిపారు. ఆ యా సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలు బాప్టిస్టులను ఒకత్రాటిపైకి తెచ్చేవిగా ఉంటూ, బాప్టిస్ట్ సంఘాల అభ్యున్నతికై దోహదపడతాయన్న భరోసా వారు కలిగున్నారు. అది అందర్లోనూ కలిగేట్లు మా సమావేశాలు ఉండాలన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు అధ్యక్ష కార్యదర్శులైన రెవ.విజమూరి విజయ కుమార్, టిడియస్ కుమార్ (యలమంచిలి) తదితరులు. దీనిపై మిగతావారెలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

## కనబడుట లేదు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. నులకపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు మంగళగిరి - తాడేపల్లి మధ్యలోనున్న నులకపేటలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం. ఇట్లు.. ***మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబీకులు.***

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టిఐసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9885771982**

## అపొస్తలుల కార్యములు - ఓ వివరణ! 6

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **- ఎడిటర్.**

**ప్రశ్న :** అపొ.కార్యములలో అపొస్తలులు యేసు పునరుత్థాతనము గురించి సాక్ష్యము ఇచ్చారు అను దానిని వివరించుము. పౌలు తన పత్రికలలో ఏ అధ్యాయమునందు పునరుత్థానము గురించి దీర్ఘముగా వివరించాడు, బైబిల్ నందు పునరుత్థానము లేదా రూపాంతరము పండుకొని పరలోకమునకు ఆరోహణమగుట ఎన్ని పర్యాయములు కలదు?

**జవాబు :** అపొ.కార్యములలో యేసు పునరుత్థానము ఒక ప్రాముఖ్యమైన అంశము. ఇస్కరియోతు యూదాకు బదులుగా ఎన్నుకోబడిన మత్తయ కూడా యేసు పునరుత్థానమునకు సాక్షియై యుండెను (అపొ.కా.1:21-26) పెంతెకోస్తు దినమున పేతురు తన ప్రసంగమునందు పునరుత్థానము గురించి యూదులందరికి వివరించెను. కీర్తనలు 16:9-10 నందు వ్రాయబడిన ప్రవచనములు యేసు పునరుత్థానమునకు చెందినవిగా అపొ.కా.2:24-31 వచనములలో దృఢముగా సాక్ష్యమిచ్చుచున్నాడు. అదే విధంగా కీర్తనలు 110:1నందు వ్రాయబడిన ప్రవచనములు యేసు పునరుత్థానము పొందుకొనిన దేవుడని కుడి పార్శ్వమున కూర్చొనియున్నాడు అను సత్యమును సూచించుచున్నదని అపొ.కా.2:34-36 వచనములయందు ఆయన యూదులకు తెలియచేయుచున్నాడు.

అపొ.కా.3:1-8 వచనములలో సుమారు 40 సం॥ల వయస్సు కలిగిన పుట్టు కుంటివానిని దేవుడు పేతురు పరిచర్యలో స్వస్థపరచాడు ఇందుకు పేతురు పునరుత్థానము పొందిన యేసు నామము ఈ కుంటివానిని స్వస్థపరచెనని యేసుని గురించిన సాక్ష్యమిచ్చుచున్నాడు.

యూదులలో సద్దుకయ్యుల తెగవారు పునరుత్థానమును విశ్వసించారు కనుక పేతురు యేసు పునరుత్థాన సత్యము ప్రకటించుచుండగా వారు కలవరపడ్డారు (అపొ.కా.4:1-3, 4:10) ఇందుకు యూదుల పెద్దలు యేసు నామమున ఇక యెంత మాత్రము మాటలాడ కూడదని పేతురు, యోహానులను బెదిరించిరి (అపొ.కా.4:17-21). అయినను అపొస్తలులును యేసు గురించి సాక్ష్యము ఇచ్చిరి (అపొ.కా.4:33).

అన్యజనుడైన కొర్నెలి గృహమునకు దేవుని చేత పేతురు పంపబడినపుడు కూడా పేతురు యేసు పునరుత్థానము గురించి సాక్ష్యము ఇచ్చాడు (అపొ.కా.10:1, 10:40-48).

ఒకప్పుడు పౌలు పాసాదియాలోని అంతికయుకు వచ్చాడు (అపొ.కా.17:23, 17:31-32) పౌలు ఒక సమయమున యెరూషలేములో ఉండెను. ఆ సమయమున పరిసయ్యులు ఉండిరి వీరు నీతిమంతుల పునరుత్థానమును నమ్ముతారు కానీ దుష్టులు కోరుకున్న తీర్పు, పునరుత్థానమును నమ్మరు. కానీ, యేసుక్రీస్తు ఈ రెండు పునరుత్థానములు కలవని భోదించాడు (యోహాను 5:29). బైబిల్‌లో పరిసయ్యులు పునరుత్థానము ఉందని నమ్మేవారు. కానీ, సద్దుకయ్యుల తెగవారు పునరుత్థానమును నమ్మేవారుకాదు. ఈ సమయములో పౌలు పునరుత్థానము ఉన్నదనుటకు సాక్షిగా ఉండినాడు (అపొ.కా.23:6-10) తదుపరి అతడు ఫేలిక్సు అధికారి ఎదుట కూడా పునరుత్థానము ఉందని సాక్ష్యమిచ్చాడు (అపొ.కా.24:3, 24:14-21).

తదుపరి 1కొరింథీ 15వ అధ్యాయమంతయు పౌలు పునరుత్థానము కలదని ఎంతో వివరముగా వ్రాసాడు. బైబిల్ నందు జీవ పునరుత్థానము పొందుకొని లేదా రూపాంతరము పొందుకొని పరలోకమునకు ఆరోహణమగుట దిగువ వ్రాయబడినట్లు 5 పర్యాయములున్నట్లుగా వ్రాయబడింది.

1) యేసు పునరుత్థానము ఆరోహణము
2) యేసు మధ్యాకాశంలో వచ్చునప్పుడు పరిశుద్ధులు
3) ప్రకటన గ్రంథమందలి 1,44,000 మంది
4) ప్రకటన గ్రంథమందలి ఇద్దరు సాక్షులు
5) ప్రకటన గ్రంథమునందు 7 సం॥ల కాలములో మరణించు భక్తులు.

# వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు

**నీ** దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు ధీర్ఘాయు ష్మంతుడ గునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. నిర్గమా కాండం 20:12

దూరంగా ఒక కాకి కూర్చొని ఉంది. దానికి ఆకలిగా ఉంది. చావడిలోని ముసలి ఎద్దుకు కూడా ఆకలిగానే ఉంది. ఎద్దు నోటికి హితంగాచ, అంత పచ్చగడ్డి కావాలి.. దొరకదు. కాకికి ఎద్దు వెన్నుమీద ఉన్న పుండు కావాలి.. దొరుకుతుంది. కాకి పొడిచినప్పుడు ఎద్దుకు బాధగా ఉంటుంది. నొప్పిగా ఉంటుంది. పౌరుషంగా ఉంటుంది. అంతలోపే ఏడుపు కూడా ఉంటుంది.



**పి.ఇమ్మానుయేలు,**
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

ఇప్పుడది పనిచేయలేని ముసలి ఎద్దు- వ్యవసాయానికి పనికిరాని ఎద్దుకావచ్చుకాని ఒకప్పుడు ఆ ఎద్దు ఎలా బతికింది రాజులా బతికింది. దాని యజమాని దానిని చూసి గర్వ పడేవాడు. దానికి తోడుగా జత ఎద్దును తీసుకొనివచ్చి రెండిటినీ బాగా అలంకరించి ఊరంతా ఊరేగించి పొంగిపోయేవాడు. "నా ఎద్దుల శౌర్యాన్ని చూస్తారా? అని బండి మీద పుట్టెడు వడ్ల బస్తాలను వేసి ఆ బరువును చేరువులో ఈ మూలనుంచి ఆ మూలవరకూ నా ఎద్దులు లాగుతాయి చూడండి. అని సవాలు చేసాడు. ఊరు ఊరంతా ఆ పరాక్రమం చూడడానికి జమ అయ్యింది. అంతటా ఉత్సవం- ఎద్దులకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. యజమాని చర్నాకో తోపకముందే అవి అంత బరువును, పుట్టెడు వడ్లను ఈడ్చి అవతల పారేశాయి. ఆ పరాక్రమం నేడు ఆ ముసలి ఎద్దుకు గుర్తుకు వచ్చింది.

ఇవాళ ఆ పరాక్రమాన్ని ఆ యింట్లో గుర్తు చేసుకొనేవారు ఎవరూ లేరు. మురిపెంగా ఆ విషయాన్ని మాట్లాడుకొనేవారూ లేరు. "నా జత ఎద్దు అదృష్టవంతురాలు ముందే చనిపోయింది" అనుకొంది ఆ ఎద్దు.

కాకి మళ్ళీ కావుమంది. ఎద్దు పుండు దానికి రుచి. అదివస్తే? వచ్చి పుండును పొడిస్తే? తోకతో కూడా విసురుకోలేని పరిస్థితి" అని ఎద్దు దీనంగా అనుకొంది. యజమాని దానిని పట్టించుకోడు. ఇప్పుడు అతడి ద్యాసంతా క్రొత్తగా కొట్టంలోకి చేరిన జోడు ఎడ్లగురించే. వయసు ఉండి కళకళలాడుతున్న ఆ జోడు ఎడ్లను చూసి అతడు మురిసిపోతున్నాడు. తనని చూసి? రోత పడుతున్నాడు.

ఒరేయ్!.. అప్పుడే మర్చిపోయావా? నేను నీ దగ్గరకు వచ్చిననాడు నువ్వు ఉత్త పది ఎకరాల అసామివి... ఇవాళ? యిరవై ఎకరాలకు కామందువి... నా రక్తమాంసాలను ఏకం చేస్తేనే కదరా అవినీకు వచ్చింది? అనుకొంది ఆ ఎద్దు. కాని ఆ మాటను ఆ యింట్లో ఎవరు అనుకొంటారు? ఎవ్వరూ అనుకోరు. ఆ యింట్లో కుక్కిమంచంలో కూచుని ఉన్న యజమాని తండ్రి తప్ప.

ఆయన పనికూడ అయిపోయింది. కుటుంబం కోసం తన శక్తిని ధారపోసీ ధారపోసీ అంతా ఆవిరి అయిపోయింది. ఇవాళ ఆ ముసలాయన వల్ల ఆ కుటుంబానికి ఎటువంటి లాభంలేదు. అందుకే అతడిని మూల కూర్చోపెట్టారు. మూలనే ఉంచేశారు. కొడుకు పట్టించుకోడు. కోడలు సరిగ్గా అన్నం పెట్టదు. పిల్లలకి తాత అంటే గౌరవంలేదు. గౌరవం కలిగించే మాటలు పిల్లలతో చెప్పాలని ఆ తల్లిదండ్రులకు లేదు.

అప్పుడప్పుడూ ఆ ముసలాయన, ఎవరూలేని సమయం చూసుకొని ముసలిఎద్దు దగ్గరకు వచ్చి కన్నీళ్ళు పెట్టుకుంటాడు. నీ బాధనాకు తెలుసు అన్నట్లుగా చూస్తాడు. ఆ మాటకొస్తే ఆయన బాధమాత్రం ఆ ముసలి ఎద్దుకు తెలియదా?

అదిగో ఆ ముసలాయన్ని కాకిలా పొడవడానికి ఆయన కోడలు వస్తోంది. ఎద్దుకండను పొడవడానికి కాకిరెక్కలు ఆడిస్తోంది. అబ్బా ఎంత బాధగా ఉంటుందో.

వయస్సు మళ్ళిన ఎద్దులను కొనేందుకు కబేళాలు ఉన్నట్టు వయస్సు మళ్ళిన తల్లిదండ్రులను కొనే కబేళాలు లేవు. ఒకవేళ ఉంటేగింటే మనిషి జాతి నిర్మొహమాటంగా వారికి తమ తల్లిదండ్రులను తరలించగలరని దశాబ్దాలు క్రితమే శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. దశాబ్దాలు గడిచిపోయాయి. అదృష్టవశాత్తు అలాంటి కబేళాలు రాలేదు. కాని వాటికి బదులుగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లు, వృద్ధుల శరణాలయాలు, కన్న బిడ్డలు ఉండగా కూడా అనాధలుగా చనిపోయేవారికి దహన సంస్కారాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి.

మనం పుడితే నిద్ర మానుకొని జోలపాడి, నిద్ర పుచ్చిన తల్లిదండ్రులు, మనకు జర్వంకాస్తే వాళ్ళ వళ్లు వెచ్చబడ్డ తల్లిదండ్రులు, మనకు దెబ్బ తగిలితే వాళ్ళ కళ్లల్లో నీళు ఉబికే తల్లిదండ్రులు, ఎన్ని ఆశలు పెట్టుకొని, ఎన్ని ఆత్రాలు పెట్టుకొని, ఎన్ని అపురూపాలు అల్లుకొని బిడ్డలను సాకి తరించి ఉంటారు. ఇవాళ వయసు ఉడిగినంత మాత్రాన వారు కానివారౌతారా?

ఇప్పుడు మనం తప్పకుండా రాయి తీసుకొని కాకిని ఎగరగొట్టాలి. ముసలి తల్లి దండ్రుల చేతిలోని ఊత కర్రలను అవతల పారేసి మన భుజాన్ని అసరాగా యివ్వాలి. ప్రతి పండుగ కాలంలోను మన పెద్దల ఒడిలో క్రొత్త బట్టలు పెట్టి కృతజ్ఞతా పూర్వకంగా వారికి నమస్కరించాలి. అలా చేస్తేనే మానవులం, చేయకపోతే? దానవులం!!!



క్రీస్తునందు ప్రియ 'క్రైస్తవనాడు' ఎడిటర్ కుటుంబానికి దైవాశీస్సులు. దేవుని దయతో, మనుష్యుల దయతో 12వ, సంవత్సరంలోనికి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక ప్రచురణ కర్తలకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాము. సర్వశక్తుడైన దేవునికి, యేసుక్రీస్తు నామమున స్తుతులు, స్తోత్రములు తెలియజేస్తున్నాము.

**పాస్టర్ షాలేమ్ ఇశ్రాయేల్ అరసవెల్లి,**
జీవజలములు రేడియో, విడియో, టి.వి., ఇంటర్నెట్, సంఘ పరిచర్యలు, విశాఖపట్నం.

## పదకొండేళ్లు పూర్తిచేసుకున్న 'క్రైస్తవనాడు'కు శుభాకాంక్షలు



పత్రిక నడపటం కత్తిమీద సాము. మేము పత్రికా సాములో అదరక, బెదరక సాగిపోగలము. లక్షల కళ్ళు మా ప్రతి అక్షరం చూస్తుంటాయి. మమ్మల్ని ఆసాంతం తడిమేస్తూ ఉంటాయి. ఆ స్పర్శ వెచ్చగాను, మృదువుగాను, పోటెత్తిన మంటగాను, నిదురలేమికి గురి చేస్తుంటుంది. అందువల్ల బి.పి. పెరుగొచ్చు. ఆరోగ్యం జాగ్రత్త కనకరాజుగారూ! అప్పుడే పత్రికా సాగుపై మిడుతల దండును వదులుతాడు అపవాది. ఆర్థిక నష్టాన్ని చేకూర్చుతాడు మరి జాగ్రత్త. మీకోసం నా ప్రార్ధన ఎప్పుడూ ఉంటుంది. ఆయన రాకడ వరకు పత్రిక వెలుగుతూ ఉండాలి. మీకు, మీ పత్రికా కుటుంబానికి శుభములు. ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును గాక! – **శివాజీ రాజు**, స్వర్ణదీపిక ఎడిటర్, విజయవాడ.




పదకొండు సంవత్సరాలు పూర్తిచేసుకొని 12వ, సంవత్సరంలోకి అడుగుపెట్టిన 'క్రైస్తవనాడు' పేపరుకు

## అభినందనలు

**బిషప్ జాన్‌పాల్**
సబ్బవరం, విశాఖ.

12వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు



## శుభాకాంక్షలు

**రెవ. జార్జిబాబు**
విశాఖపట్నం



వాస్తవాలను ఏరి ఉన్నదున్నట్లుగా రాసే పేపరు 'క్రైస్తవనాడు' అని నిస్సందేహంగా చెప్పగలం. ఈ పేపరు రాబోవు రోజుల్లో మరెంతగానో అభివృద్ధి చెందాలని, అనేకులకు ఆదర్శప్రాయంగా ఉండాలన్నది మా ప్రార్థన. పేపరు నడిపే కుటుంబీకులైన బ్రదర్ వై.కనకరాజు దంపతులు, వారి పిల్లలకు దేవుని దీవెనలు విస్తరించాలనీ కోరుతున్నాం.

**రెవ.డి.ప్రభుదాస్** MA.MIV.MTH
విశాఖపట్నం.

# అకారాది వాడుక శబ్దార్థాలు

బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల., చర్చ్ ఆఫ్ క్రైస్ట్,
చీపురుపల్లి, విజయనగరం జిల్లా.



| బైబిల్ పదము | అర్థము |
|---|---|
| అబ్రహాము (ఆది కాం.17:5) .......................... | సమూహామునకు తండ్రి |
| ఆదాము (ఆది కాం. 2:9) .......................... | ఎర్రని |
| ఇశ్రాయేలు (ఆది కాం. 32:28) ...................... | దేవుని బంటు |
| ఈజరు (సంఖ్యా 26:29) .......................... | సహాయము |
| ఉజ్జీయా (1దిన వృ. 11:44) .......................... | యెహోవాయే నా బలము |
| ఊజు (యోబు 1:1) .............................. | స్థిరము |
| ఋణము (కొలస్సీ 2:13–15, రోమా 1:14) ......... | అప్పు; ఆజ్ఞలను, విధులను మీరుట |
| ఎలీషా (1రాజులు 19:16)......................... | దేవుడే రక్షణయైన వాడు |
| ఏలీయా (1రాజులు 17:1).......................... | యెహోవా నా దేవుడు |
| ఐనోను (యోహాను 3:23)........................... | ఊటలు |
| ఒత్నియేలు (యెహో.15:17) .......................... | దేవుని శక్తి మంతుడు |
| ఓబద్యా (ఓబ. 1వ.) ................................ | దేవుని ఆరాధించువాడు |
| ఔగుస్తు (లూకా 2:1) ............................ | పూజనీయుడు |
| అంద్రెయ (మత్తయి 10:2) ........................... | పౌరుషము గలవాడు |
| కనాను (ఆది కాం.9:18) .......................... | పల్లమైన ప్రదేశము |
| ఖజానా దారుడు (ఎజ్రా 1:8;7:21,రోమా16:23)...... | ధనాగారమంతటిపై అధిపతి/ గృహనిర్వాహకుడు |
| గబ్రియేలు (దానియేలు 8: 16) ........................ | దేవుని మనిషి |
| ఘనత వహించిన (లూకా 1:1) ........................ | గౌరవనీయులగు |
| జ్ఞాని (దానియేలు 2:12–14) .................... | దైవజ్ఞానమునభ్యసించిన విద్వాంసుడు |
| చతుష్టయము (అపో.కా. 12:4) ........................ | ఖైదీలను కాచియుండు నలుగురు రాణువ వారి గుంపు |
| చలువరాయి (1దిన వృ. 29:2) ........................ | ఒక తరహా సున్నపురాయి |
| జక్కయ్య (లూకా 19:1–10) .......................... | పవిత్రుడు |
| టల్మోను (1దిన వృ. 9:17) .......................... | బాధింపబడువారు |
| తబితా (అపో.కా. 9:36) ......................... | జింక |
| థెయొఫిల (లూకా 1:1) ............................. | దేవ ప్రియుడు |
| దర్యావేషు (దానియేలు 5:31) ......................... | రాజు |
| ధన్యవాక్యములు (మత్త 5:3–12,లూకా 6:20–23) .... | దీవెన వచనములు |
| నతనయేలు (యోహాను 1:45) .......................... | దేవుని బహుమానము |
| పనూయేలు (లూకా 2:36) ............................ | దేవుని సముఖము, దేవుని దర్శనము |
| ఫరో (2రాజులు 23:29; యిర్మీ 44:30) ....... | మహా వంశము |
| బర్నబా (అపో.కా. 4:36) ......................... | హెచ్చరిక చేయువాడు |
| భయభక్తులు (మత్త 10:28; లూకా 1:50..) ........... | దేవునికి భయపడుట |
| మరియ (మత్తయి 1:16) ............................ | తిరుగుబాటు |
| యరోబాము (2రాజులు 13:13) ....................... | జనులు విస్తరింతురు |
| రబ్బీ (మత్తయి 23:7) ............................ | బోధకుడు |
| లాజరు (లూకా 16:20) ............................ | దేవుడు సహాయము చేయువాడు |
| వందనముల (రోమా 16:16) .......................... | సుభములు (సలాము) |
| సమూయేలు (1సమూ. 1:20) .......................... | దేవుడు ఆలకించెను |
| శారా (ఆది కాం. 17:15) ....................... | రాణి |
| షద్దాయి (సంఖ్యా 1:6) ............................ | సర్వశక్తి గల |
| హవ్వ (ఆది కాం. 3:20) ....................... | జీవము |
| క్షమాపణ (కీర్తనలు 32:1; 78:3) .................... | ప్రాయశ్చిత్తము నొందుట |



**Raj 'n' Raj's Charitable Trust**
Regd. No. : 297/2016

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

*Website :* rajnrajscharitabletrust.weebly.com
*Email :* rajnrajscharitabletrust@gmail.com

16-30 సెప్టెంబర్ 2017 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 

# వ్యర్థమైన మాటలు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

మన హృదయంలో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము 'వ్యర్థమైన మాటలు'. కొందరు అదుపు లేకుండా ఎడాపెడామని మాట్లాడేస్తుంటారు. విస్తారమైన మాటలలో దోషముంటుందని వాక్యములో ఉంది. మనము మాట్లాడే ప్రతి వ్యర్థమైన మాటకు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుంటుంది. నీకు మాట్లాడే మాటలను బట్టి నిన్ను తీర్పుతీరుస్తారు. వ్యర్థముగా మాట్లాడటము ఇతరుల మీద కొండెములు చెప్పడము, నీమాటలద్వారా ఇతరులకు కీడు కల్పించడము వంటివి దేవునికి అయిష్టమైన కార్యములు. కొందరు కత్తిపోటువంటి మాటలతో ఇతరులను విమర్శిస్తు గాయపరుస్తుంటారు. నాలుకతో కల్లలాడుతూ, కొండెములు చెపుతూ కుటుంబములు కూల్చివేస్తారు. ఇటువంటివారు ఈ రోజు వాక్యముద్వారా వారి ప్రవర్తనను చక్కదిద్దుకోవాలి. భక్తి గలవారమని చెప్పుకుంటూ తమ నోటిని అదుపులో పెట్టుకోకుంటే వారి భక్తి వ్యర్థము అని యాకోబు భక్తుడు వ్రాస్తున్నాడు. నాలుకను గూర్చి పరిశుద్ధగ్రంథములో ఒక అధ్యాయమంతా ఉందంటే నాలుక వలన వచ్చే కీడు ఎంతో ఊహించండి. నాలుకను అదుపులో పెట్టుకోవాలి. నీవు మాట్లాడే వ్యర్థమైన మాటలన్నిటిని విడిచిపెట్టాలి. నీ మాటలు ఇతరులకు ఆదరణకరముగా కృపాసహితముగా ఉండాలి గాని ఇతరులకు కీడు కల్పించకూడదు.

**"సర్పసంతానమా, మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా. సజ్జనుడు తన మంచి ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును; దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములను తెచ్చును. నేను మీతో చెప్పునదేమనగా - మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటలనుగూర్చియు విమర్శదినమున లెక్క చెప్పవలసియుందురు. నీ మాటలనుబట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు; నీ మాటలనుబట్టియే అపరాధివని తీర్పునొందుదువు."** - మత్తయి 12:34-37

యేసుప్రభువు శాస్త్రులు పరిసయ్యులతో - మీరు చెడ్డవారైయుండి మంచి మాటలు ఏలాగు మాట్లాడుతారు. మీరు మాట్లాడే ప్రతి వ్యర్థమైన మాటకు తీర్పు ఉంటుంది అంటూ హెచ్చరిస్తున్నాడు. హృదయము నిండిన దానిని బట్టియే నోరు మాట్లాడుతుంది. హృదయము దేవుని వాక్యముతో నింపుకుంటే నీ నోటినుండి దేవుని వాక్యమే వస్తుంది. నీతిమంతుని నోరు జీవపు ఊట. యేసుప్రభువు సజ్జనుని హృదయమును మంచి ధననిధితో పోల్చాడు. సజ్జనుని హృదయములో నుండి సద్విషయములే వస్తాయి. మన హృదయమంతా వ్యర్థమైనవి నింపుకుంటే నీ హృదయములో నుండి వ్యర్థమైన మాటలు, దుర్విషయములే వస్తాయి. మనిషి పలికే ప్రతి వ్యర్థమైన మాటకు తీర్పు ఉంటుంది. కాబట్టి కొందరు విశ్వాసులే 24 గంటలు ముసలమ్మ ముచ్చట్లతో సమయం వ్యర్థము చేస్తారు. విశ్వాసి దైవభయం కలిగి తన నోటిని నాలుకను కాపాడుకోవాలి. నీ నోటి మాటలనుబట్టి నీతిమంతుడవని, అపరాధివని నిన్ను తీర్పుతీరుస్తారు.

**"నా నాలుకతో పాపముచేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును భక్తిహీనులు నా యెదుటనున్నప్పుడు నా నోటికి చిక్కము ఉంచుకొందు ననుకొంటిని."** - కీర్తన 39:1

విశ్వాసి తన నోటికి చిక్కము పెట్టుకోవాలి. భక్తిహీనుల యెదుటనే కాదు, కుటుంబ సభ్యులు నీతో పోట్లాడటానికి సిద్ధముగా వున్నప్పుడు కూడ నీ నోటికి చిక్కము పెట్టుకోవాలి. వివాదము అధికము కాకుండా నీ నోటిని అదుపులో పెట్టుకుంటే అల్లరి అణిగి పోతుంది.కుటుంబములో నెమ్మది సమాధానముంటుంది.

**" విస్తారమైన మాటలలో దోషముండకమానదు.తన పెదవులను మూసికొనువాడు బుద్ధిమంతుడు."** - సామెతలు 10:19

విస్తారమైన మాటలలో దోషము ఉంటుంది. అందుకే తక్కువగా మాట్లాడాలి. పగటి మాటలు పనికిచేటు, రాత్రి మాటలు నిద్రకుచేటు అని పెద్దలు అంటుంటారు. పగలు మాట్లాడితే పనికి అంతరాయము కలుగుతుంది. రాత్రి మాట్లాడితే నీ శరీరమునకు విశ్రాంతి దొరకదు. కాబట్టి వ్యర్థమైన మాటలు మాట్లాడటము మానుకోవాలి.

**"పెక్కు మాటలు పలుకువాడు బుద్ధిహీను డగును. నీ దేహమును శిక్షకు లోపరచునంత పని నీ నోటివలన జరుగనియ్యకుము;"** -ప్రసంగి 5:3,6

ఎక్కువగా మాట్లాడేవాడు బుద్ధిహీనుడు.పెదవులు మూసికొను వాడు బుద్ధిమంతుడు. కొన్నిసార్లు నీ బుద్ధిహీనమైన మాటల వలన నీ దేహమునకు శిక్ష పడుతుంది. అందుకే భక్తుడు - నీ దేహమును శిక్షకు లోపరచే పనిని నీ నోటివలన చేయక అంటున్నాడు. కొందరు స్త్రీలు తెలివితక్కువగా మాట్లాడి దెబ్బలు తింటారు. అందుకే సమయం సందర్భము చూచి అవసరమును బట్టియే మాట్లాడాలి. నోటిని నాలుకను భద్రము చేసికొనువాడు శ్రమలనుండి తన ప్రాణమును కాపాడుకుంటాడు.

**"మితముగా మాటలాడువాడు తెలివిగలవాడు శాంతగుణముగలవాడు వివేకముగలవాడు. ఒకడు మూఢుడైనను మౌనముగా నుండినయెడల జ్ఞాని అని యెంచబడును అట్టివాడు పెదవులు మూసికొనగా వాడు వివేకి అని యెంచబడును."** - సామెతలు 17:27,28.

నీకు దేనిని గూర్చియైన అవగాహన లేకుంటే మౌనముగా ఉండు. నీకు తెలియని దానిని గూర్చి వ్యర్థముగా బుద్ధిహీనతను వ్యక్తపరిచే కంటే నీవు మౌనముగా ఉంటే జ్ఞానివి అనుకుంటారు. వివేకిగా యెంచబడతావు. తక్కువగా మాట్లాడేవాడు తెలివిగలవారు అని పరిశుద్ధ గ్రంథము బోధిస్తుంది.

**"మృదువైన మాట క్రోధమును చల్లార్చును నొప్పించు మాట కోపమును రేపును."** - సామెతలు 15:1

మృదువైన మాట క్రోధమును చల్లారుస్తుంది గనుక విశ్వాసిగా నీవు మృదువుగా మాట్లాడాలి. ఎదుటి మనిషి కోపముతో ఉన్నప్పుడు నీవు మృదువుగా ఉంటే వారి కోపము మంచులా కరిగిపోతుంది. నీవు కూడ మాటకు మాట మాట్లాడుతూ నొప్పించే మాటలు పలికితే ఎదుటివారికి కోపము ఎక్కువయిపోతుంది. కోపములో విచక్షణ కోల్పోయి చేయరాని కార్యములు చేస్తారు గనుక నీ నోటి మాటలు చాలా జాగ్రత్త!

**"ఒకని నోటి ఫలముచేత వాని కడుపు నిండును. తన పెదవుల ఆదాయముచేత వాడు తృప్తిపొందును. జీవ మరణములు నాలుక వశము దానియందు ప్రీతిపడువాడు దాని ఫలము తిందురు."** - సామెతలు 18:20,21

కొందరు వారి నోటి ద్వారా చెడ్డమాటలు కుమ్మరిస్తారు. వారు దాని ఫలము పొందుతారు. ఏ భాషలో తిట్టినా చెడ్డమాటలు చెడ్డమాటలే. జీవ మరణములు నాలుక వశము. నీ నోరు జీవజలపు ఊటగా ఉండాలి. చెడ్డమాటలు మాట్లాడితే నీ ఆయుష్షు తగ్గిపోతుంది.

**"బ్రతుక గోరువాడెవడైనను న్నాడా? మేలునొందుచు అనేక దినములు బ్రతుకగోరువాడెవడైన నున్నాడా? చెడ్డమాటలు పలుకకుండ నీ నాలుకను కపటమైన మాటలు పలుకకుండ నీ పెదవులను కాచుకొనుము."** - కీర్తన 34:12,13

సుఖముగా నెమ్మదిగా సమాధానముతో మేలు నొందుచు అనేక దినములు బ్రతకాలంటే చెడ్డమాటలు పలుకకుండ నీ నాలుకను, కపటమైన మాటలు పలుకకుండా నీ పెదవులను కాపాడుకోవాలి. దేవుని దయ మనుష్యుల దయ సంపాదించుకోవాలంటే నీవు చెడ్డ మాటలు పలుకకూడదు. అందుకే కీర్తనకారుడు - నా నోటి మాటలు నా హృదయ ధ్యానము నీకు అంగీకారముగా ఉండాలని ప్రార్థిస్తున్నాడు. సృష్టిని గమనించి చూస్తే దేవుడు మనలను నిర్మించిన రీతి ఎంతో అద్భుతముగా ఉంటుంది. రెండు కళ్ళు, రెండు చెవులు ఇచ్చాడు గాని నోరు ఒక్కటే ఇచ్చాడు. అంటే ఎక్కువగా చూడాలి, వినాలి గాని తక్కువగా మాట్లాడమని అర్థము.

**"ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదా నించువాడునై యుండవలెను. ఎవడైనను తన నోటికి కళ్లెము పెట్టుకొనక తన హృదయమును మోసపరచు కొనుచు భక్తిగలవాడనని అనుకొనిన యెడల వాని భక్తి వ్యర్థమే".** - యాకోబు 1:19,26

నోరు అదుపులో పెట్టుకోలేని వాని భక్తి వ్యర్థమంటున్నాడు. కాబట్టి నీవు స్వస్థబుద్ధి గలిగి మాట్లాడాలి. నోటిని అదుపు చేసికొనని వాడు సాతానుయొక్క ఆధీనములో ఉంటాడు.

**"అనేకవిషయములలో మన మందరము తప్పిపోవు చున్నాము. ఎవడైనను మాట యందు తప్పనియెడల అట్టి వాడు లోప ము లేనివాడై, తన సర్వశరీరమును స్వాధీన మందుంచు కొన శక్తిగలవాడగును."** - యాకోబు 3:2

నాలుక శరీరములో చిన్న అవయవమైనా దాని ద్వారా కీడు, మేలు రెండూ సంభవించగలవు. చిన్న నిప్పు ఏ విధముగా పెద్ద అడవిని తగులబెడుతుందో అలాగే నాలుక ద్వారా సర్వశరీరమునకు మాలిన్యము కలుగుతుంది. ఒక్క నోటి నుండే ఆశీర్వచనము, శాపవచనము బయలు దేరుతుంది. విశ్వాసి ఆలాగుండకూడదని యాకోబు భక్తుడు హెచ్చరిస్తున్నాడు.

**"అలాగుననే నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అతిశయపడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును! నాలుక అగ్నియే. నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయును."** - యాకోబు 3:5,6

**"దీనితో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికెగా పుట్టిన మనుష్యులను శపింతుము. ఒక్క నోటినుండియే ఆశీర్వచనమును శాపవచనమును బయలువెళ్లును; నా సహోదరులారా, యీలాగుండకూడదు."** - యాకోబు 3:9,10

నీ నోటి ద్వారా ఇతరులకు మేలు కలగాలి; కీడు కల్పించవద్దు. మన నోటిని వ్యర్థమైన మాటలకు వాడకూడదు. కొందరు నోటిని ఏవిధముగా వ్యర్థముగా వాడుకుంటారో కొన్ని కార్యములు వాక్యము నుండి గమనించుదాము.

**1.విమర్శించడము:** కొందరు చాలా సునాయాసముగా ఇతరులను విమర్శిస్తుంటారు. అది విశ్వాసిగా నీకు తగదు. ఇతరులను విమర్శించే అలవాటుంటే వదిలిపెట్టాలి. నీవు ఒక వ్రేలు చూపి ఇతరులను విమర్శిస్తే మూడు వ్రేళ్ళు నీవైపు చూపిస్తు నిన్ను నీవు విమర్శించుకోమంటాయి. ఒక వ్రేలు పైకి దేవుని వైపుకు చూపుతు దేవుడే తీర్పరి అని హెచ్చరిస్తుంది. కాబట్టి ఇతరులను విమర్శించే ముందు నీవు సరిగ్గా ఉన్నావో లేదో స్వపరీక్ష చేసుకోవాలి. విమర్శించడము సాతాను స్వభావము. నీవు ఇతరులను విమర్శిస్తే సాతాను అనుచరుడవైపోతావు జాగ్రత్త! సాతానుడు దివారాత్రములు మనుష్యుల మీద నేరములు మోపుతాడు. కాబట్టి విమర్శించే స్వభావము నీకుంటే తొలగించుకోవాలి.

**"మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని. - రాత్రింబగళ్లు మన దేవుని యెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు."** - ప్రకటన 12:10

**2. కొండెములు చెప్పడము:** కొందరికి కొండెములు చెప్పడమంటే చాలా ఇష్టము. అక్కడ మాటలు ఇక్కడ, ఇక్కడ మాటలు అక్కడ చెబుతుంటారు. ఇది దేవునికి ఇష్టము లేదు. దీని ద్వారా దేవుని దీవెనలు పోగొట్టుకుంటావు. ఒకరి విషయములు మరొకరితో చెపుతుంటే కుటుంబములోని వ్యక్తుల మధ్య మనస్పర్థలు పెరిగి కుటుంబములు కూలిపోతాయి. కాబట్టి ఎక్కడవి అక్కడే విడిచిపెట్టాలి.

**"కట్టెలు లేనియెడల అగ్ని ఆరిపోవును. కొండెగాడు లేని యెడల జగడము చల్లారును. కొండెగాని మాటలు రుచిగల పదార్థములవంటివి అవి లోకడుపులోనికి దిగిపోవును."** - సామెతలు 26:20,22

కొండెములు చెప్పేవారు ఎంతో ఆకర్షణీయముగా మాట్లాడుతు కీడు కల్పిస్తారు. కొందరు స్త్రీలు ఇంట్లో పనులు అయిపోగానే గుంపులుగా కూడుకొని ఇతరుల గూర్చి మాట్లాడుకుంటారు. ప్రార్థన చేయరు గాని ఇతరుల గూర్చి ఏవేవో మాట్లాడుకుంటారు. ఇతరుల గూర్చి మాట్లాడే హక్కు నీకు లేదు. దాని వలన నీకు కీడు కలుగుతుంది. దేవుని ఆశీర్వాదములు పోగొట్టుకుంటావు. ఒకవేళ ఇలాంటి స్వభావము నీకుంటే తొలగించుకోవాలి. అదే ఇద్దరు కలసి ఏకమనస్సుతో ప్రార్థన చేస్తే ఎంత ఆశీర్వాదము. అట్టి కుటుంబములలో దేవుని దీవెనలుంటాయి. కొండెములు చెప్పడము, లేని వార్తలు పుట్టించడము, ఇతరుల పేరు పాడుచేయడము, కీడు కల్పించడము వంటి కార్యములు శిక్షార్హమని గ్రహించి దైవభయము కలిగి వదలిపెట్టాలి.

**"కొండెము ప్రచురము చేయువాడు బుద్ధిహీనుడు."** - సామెతలు 10:18

**3. ముఖస్తుతి:** ముఖస్తుతి అంటే అనవసరముగా పొగడటము. నీవు ఎవరిని ముఖస్తుతి చేయనవసరము లేదు. దేవుడే ఘనతకు, స్తుతికి యోగ్యుడు. మనుష్యులను వ్యర్థముగా మెచ్చుకోవద్దు.

స్త్రీలు ఇంటింట తిరుగుచు బద్ధకురాండ్రైయుండక, భర్తను, పిల్లలను చూచుకొనుచు ఇంటి పనులు చేసుకోవాలని పౌలు భక్తుడు స్త్రీలను హెచ్చరిస్తున్నాడు.

**"మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్రగుటకు మాత్రమేగాక ఆడరాని మాటలాడుచు, వదరుబోతులును పరులజోలికి పోవు వారునగుటకును నేర్చుకొందురు."** -1తిమోతి 5:13

**"మాటి మాటికి నీ పొరుగువాని యింటికి వెళ్లకుము, అతడు నీవలన విసికి నిన్ను ద్వేషించునేమో."** - సామెత 25:17

కొందరికి మాటిమాటికి పొరుగువారింటికి వెళ్లే అలవాటు ఉంటుంది. అలా వెళ్లే వారు నీ వలన విసికిపోయి నిన్ను ద్వేషిస్తారని వాక్యం తెలియజేస్తుంది. నీ పొరుగువారు శ్రమలలో ఉంటే రోగముతో బాధపడుతుంటే ప్రభువు నామమున వెళ్లి ప్రార్థించి వారి ఇబ్బందులలో పరామర్శించడములో తప్పులేదు గాని పనిపాటులు వదిలి అస్తమానము పొరుగువారింటికి వెళ్లకూడదు. దాని వలన వారి పనులకు ఆటంకము, నీ పనులు వెనుకబడిపోతాయి. అది దేవుని చిత్తము కాదు.

**4.కత్తిపోటువంటి మాటలు:** కొందరు కత్తిపోటువంటి మాటలతో ఇతరులను గాయపరుస్తారు.

**"కత్తిపోటువంటి మాటలు పలుకువారు కలరు. జ్ఞానుల నాలుక ఆరోగ్యదాయకము."** - సామెతలు12:18

**"నా ప్రాణము సింహముల మధ్యనున్నది కోపోద్రేకుల మధ్యను నేను పండుకొనుచున్నాను వారి దంతములు శూలములు అవి అంబులు వారి నాలుక వాడిగల కత్తి."** - కీర్తనలు 57:4

కొందరు నాలుకతో పదునైన మాటలు మాట్లాడుతారు. అట్టివారి నాలుకను కీర్తనకారుడు వాడిగల కత్తితో పోలుస్తున్నాడు. నీ నాలుక ద్వారా ఇతరులకు నెమ్మది సమాధానము జీవము కలగాలి. నీ మాటలతో ఇతరులను గాయపరిచే అలవాటుంటే తొలగించుకోవాలి. కొన్ని కుటుంబాలలో అత్తాకోడళ్లు ఎప్పుడూ పోట్లాడుతుంటారు. అందరిని వదిలి వచ్చిన కోడలిని బిడ్డలాగ ప్రేమిస్తే గొడవే ఉండదు. కోడలు కూడ అత్తను తన తల్లిలా ప్రేమించి గౌరవిస్తే ఇద్దరి మధ్య నెమ్మది సమాధానముంటుంది. దేవుని బిడ్డలు ఇలాగే ఉండాలి. మన మాటలతో ఇతరులను గాయపరచకుండా ప్రేమించి ఆదరించాలి.

**"ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పువేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి."** - కొలస్సీ. 4:6

విశ్వాసి మాటలు ఎల్లప్పుడు కృపాసహితముగా; ఉప్పువేసినట్లు రుచిగలవిగా ఉండాలి. ఉప్పు తక్కువయినా, ఎక్కువయినా సమస్యే. అలాగే ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యాలో తెలిసికోవాలి. నీ నాలుక ఇతరులకు జీవము, ఆదరణనివ్వాలి గాని వ్యర్థమైన మాటలు మాట్లాడకూడదు.

యెషయా 6వ అధ్యాయములో యెషయా భక్తుడు చూస్తున్న దర్శనములో దేవుని దూతలైన సెరాపులు కెరూబులు దేవుడు పరిశుద్ధుడు అని దేవుని స్తుతిస్తుంటే దేవుని పరిశుద్ధత ముందు తానెంత అపవిత్రుడో తన పెదవులు ఎంత అపవిత్రమైనవో గ్రహించి ప్రార్థించినప్పుడు దేవుని దూత అతనిని ముట్టి పవిత్రపరుస్తాడు. మన దేవుడు పరిశుద్ధుడు. ఆయన బిడ్డలముగా మనము కూడ పరిశుద్ధులముగా జీవించాలి. అపవిత్రమైన నోరు, అపవిత్రమైన పెదవులుంటే పశ్చాత్తాపముతో ప్రార్థిస్తే దేవుడు నీ నోటిని, నాలుకను ముట్టి పరిశుద్ధపరచి జీవజలముల ఊటగా చేస్తాడు.

### సిరంపూర్ యూనివర్సిటీ అనుబంధంతో..

# కరెస్పాండెన్స్ క్యాంపస్ ప్రారంభం!



రెవ.పి.ఎన్.ఎస్.చంద్రబోస్ దంపతులకు సన్మానం

స్థానిక సిమ్స్ సంఘంలో ఈనెల ఏడో తేదీన సిరంపూర్ యూనివర్సిటీలో చదువుకొని డిగ్రీలు పొందేందుకు అవసరమైన దూరవిద్యా కేంద్రం ప్రారంభమైంది.

బైబిల్ సొసైటీ అధ్యక్షులు (గుంటూరు) రెవ.పి.ఎన్.స్.చంద్రబోస్ పాల్గొని యూనివర్సిటీకి సంబంధించిన విషయాలను తెలిపారు. సర్టిఫికెట్ ఉండడంవల్ల భవిష్యత్తులో కలిగే మేలులను గురించి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధికారిక గుర్తింపున్న సిరంపూర్ యూనివర్సిటీ సర్టిఫికెట్ సేవకులకు ఎంత భరోసానిస్తుందో వివరించారు 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్. ఈ దూరవిద్యా కేంద్రాన్ని విజయనగరానికి తీసుకు రావడానికి డా.ఆర్.ఎస్. జాన్ చేసిన కృషి ఎనలేనిదని చెప్పుకున్నారు. **B.D. & D.Th.** కోర్సులు చేసేందుకు ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించవచ్చని 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ తెలిపారు. సేవకులయెడల డా.ఆర్.ఎస్.జాన్ చూపే అభిమానానికి వెలకట్టలేమని పాల్గొన్న ప్రముఖులు చెప్పారు. దీన్ని సద్వినియోగం చేసుకుంటే డా.ఆర్ఎస్.జాన్ ప్రయాస వ్యర్థం కాదన్నారు. ఆయన ఆ కృషికి తగిన ఫలితం దర్కినట్లేనన్నారు. ఎంతమంది డిగ్రీలు పొందుతారో చూడాల్సిందే.



మాట్లాడుతున్న 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్



## గారడీలకు కాలం చెల్లింది : బ్రదర్ వైకెయార్

(మొదటిపేజీ తరువాయి) అందుక్కారణం – ప్రజల్లో అవగాహన పెరగడం, విద్యావిధానంలో మార్పులు, విజ్ఞుల చర్చలు.. తద్వారా జరుగుతున్న పరిణామాలే.

దేశంలో మూఢ విశ్వాసాలకు ఎందరో అమాయకులు బలౌతున్నా.. అనేకుల్లో మార్పు రాకపోవడాన్ని ఒకప్పుడు బాగా చూసేవారం. ఇప్పుడందుకు ఎంతో భిన్నంగా కనబడుతుంది. ఎక్కడ ఎటువంటి మోసాలకు ఎవరు పాల్పడినా మరు నిమిషంలోనే అది లోకాన్ని చుట్టేస్తోంది. అందుక్కారణం – మీడియా, సోషల్ మీడియా అని చెప్పక తప్పదు. ఒక్కోసారి సోషల్ మీడియాలోనూ అబద్ధాలు చాలా జోరుగా పయణిస్తున్నాయి. ఈ విషయంలో నిజ నిర్ధారణ చేసిన తర్వాతే ఆ యా విషయాలు ఇతరులకు చేరవేయాలని హెచ్చరిస్తున్న వారూ లేకపోలేదు. అదో మంచి పరిణామం.

### క్రైస్తవంలో గారడీలు

ఈ మధ్యకాలంలోనే గారడీలతో అమాయక విశ్వాసుల్ని బురిడీ కొట్టిస్తూ కోట్ల రూపాయల సొమ్ము దండుకొంటూ విలాసాలు వెలగబెడుతున్న వారు తయారయ్యారన్నది క్రైస్తవంలోనూ స్పష్టంగా కనబడుతోంది. వారు తమ మోసపూరిత సొమ్ములతో తాము పుట్టి పెరిగిన చోట, తాము గారడీలు వెలగబెడుతూ మోసాలతో కోట్లు కూడబెట్టిన చోటా ఎకరాలకు ఎకరాలే స్థలాలు, పొలాలు కొంటున్నారు. అందుకొందరు చర్చిల పేరట నిర్మాణాలూగావిస్తుంటారనీ తెలుస్తోంది. వాటిలో పాల్గొని ఆరాధించేందుకు అక్కడ విశ్వాసులే ఉండరు. అవును మరి! అవి ఊర్లకు చివర్లో ఏ మూలనో ఉండే భూములు. అవి వారికి కేవలం ఆస్తులే. వాటి ప్రారంభోత్సవాలు మాత్రం ఆ యా ప్రాంత ప్రముఖ రాజకీయ నాయకులతో చేస్తారు. వారి దగ్గర మెప్పుకోసం! ఆ తర్వాత ఆ ప్రాంతంలో ఆరాధనలు జరగవు. జరగాలంటే వారు ప్రస్తుతం చర్చి నడిపే చోట నుంచే బస్సుల్లో తదితర వాహనాల్లో విశ్వాసుల్ని అక్కడికి తీసుకెళ్లాల్సిందే. అదో పెద్ద ప్రహసనం. అందుకే ఆ యా చర్చి బిల్డింగులు నిరుపయోగంగా ఉంటుంటాయి. ఇది అటువంటి సేవకులకు(?) డబ్బులిచ్చిన అమాయక విశ్వాసులకు పట్టదు. అటువంటివారసలు సేవకులే కాదు. వారు కేవలం 'సేవ్'కులు..

### ... వీళ్లు మోసగాళ్లే!

నీళ్లు అమ్మినోళ్లు, రుమాళ్లు అమ్మినోళ్లు, నూనె అమ్మినోళ్లు, దేవుని పేరట రకరకాల 'వస్తువులు' స్వస్థతను చేకూరుస్తాయని నమ్మబలుకుతు మోసకరమైన ట్రిక్కులతో అమ్ముకుంటున్నోళ్లందరూ మోసగాళ్లే! వాటిని అమ్ముకొంటూ దండుకున్న సొమ్ములతో నగర శివార్లలో స్థలాలు కొని నిరుపయోగంగా ఉంచిన వారికంటే దొంగలు, దోచుకునేవారు ఎవరుంటారు? ఆలోచించాలి! యేసు చెప్పిన రాబోయే దొంగలు దోచుకునే వారు వీరే అని గుడ్డిగా వారినే అనుసరించే విశ్వాసులకు అర్థమయ్యేదెప్పుడు? అని ప్రశ్నిస్తున్నారు వాక్యంలో పట్టున్నవారు.

### ... దైవాత్మ కలిగినవారు


దైవాత్మ ఏమాత్రం కలిగున్నా – వారు ఎవర్నీ మోసం చేయరు. వారినెవరూ మోసగించలేరని 'క్రైస్తవనాడు' ద్వారా మేము ఎన్నాళ్లగానో చెబుతూనే ఉన్నాం.. ఉంటాం. స్వస్థతంటూ ఆ యా వస్తువులు కొనేవారు ఒకటి ఆలోచించాలి. మోసగాళ్లు అమ్మే వస్తువులు విశ్వాసులకే పనిచేస్తాయా? వారికి మాత్రం అవి పనిచేయవా? అందుకే వారికి చిన్నపాటి అస్వస్థత చేకూరినా హాస్పటల్స్‌లో చేరుతున్నారా? అలాంటి బోధకులున్న సంఘాలకు వెళ్తున్న విశ్వాసుల్లో ఎందరో ఉన్నతోద్యోగులు, పేరొందిన వ్యాపారస్తులు, ఉన్నత చదువులు చదువుకున్నవారు, ఆలోచనాపరులు ఉన్నా వారూ కూడా వారి బోధకులు చేస్తున్నమోసాల్ని గమనించకపోవడాన్ని ఏమనాలి? కొందరైతే వారి బోధకులెన్ని తప్పులు చేసి దొరికిపోయినా అవేమీ పట్టనట్టే ఉంటారు. వారిని అన్నవారిపై మాత్రం విరుచుకు పడుతున్నారు 'అభిమానుల్లా'. అలాంటి వారు అసలు క్రైస్తవులే కారంటున్నారు వాక్యమెరిగినవారు.

### ప్రదీప్ కుమార్ × విజయప్రసాద్ రెడ్డి

మొన్నీమధ్యే కృష్ణాజిల్లాకు చెందిన ప్రదీప్‌కుమార్ రహస్యాలు బట్టబయలయ్యాయి. దాన్ని సమర్థించుకోడానికి ఆతురతతో ఓ వీడియో తీసి జనం మీదకి వదిలేసారాయన. అందెన్నో లొసుగులు. ఆ వీడియోలో తన తప్పుల్ని కవర్ చేసుకొని చెబుతూ అనవసరంగా తూ.గో.జిల్లాకు చెందిన విజయప్రసాద్ రెడ్డిని చూపించారు ప్రదీప్ కుమార్. తద్వారా మరింత ఇరుక్కున్నారాయన. వాక్యం తెలియకపోవుట వల్లే ప్రదీప్‌కుమార్ రహస్యాలు బట్టబయల అయ్యాయి. అదే వాక్యం (యేసు) తెలుసుంటే ఆ వాక్యమే ఆయన్ని కాపాడుతూ నడిపించేది. ఈయనగారి నీతిని చూపెట్టుకోడానికి మరొకర్ని బలిచేద్దామనుకున్న ఈయన బుద్ధి పరిశుద్ధ గ్రంథంలో పరిసయ్యుని ప్రార్థనను గుర్తుచేయట్లేదూ! అంటున్నారు వాక్యాసక్తిపరులు. దేవుని ఉగ్రత తన మీదకొచ్చిందేమోనని ఓ నిమిషం ప్రదీప్ కుమార్ ఆలోచించినా మారుమనస్సు వచ్చేది. అతిక్రమాలు దాచిపెట్టక ఒప్పుకుని విడిచిపెట్టేసేవారు దేవుని కనికరం పొందుతారన్న వాక్యం ఆయనకు సహకరించేదని వాక్యంలో పట్టున్నవారంటున్నారు. అందర్లోను, తుదకు ఆయన నడిపే సంఘంలోనూ దాన్ని ఒప్పుకుని విడిచిపెడతానని చెప్పి విడిచిపెడితే అందరి మన్ననలు ఆయన పొందుండేవారన్నది సేవానుభవమున్న పెద్దల మాట. అవునోకాదో ఆయన ఆలోచించాలి. ఆ విధంగా చేస్తే బాగుండేది. ఇంకా యవ్వనంలోనే ఉన్నాడు. తప్పులు ఒప్పుకుంటే ప్రభువు దగ్గర, ప్రజల దగ్గర క్షమాపణ దొరుకుతుంది. అందువల్ల ఆయన భావి జీవితం ఎంతో బాగుంటుంది అని ఈ విషయాలు విన్న క్రైస్తవ నాయకులు చెప్పుకొంటున్నారు. ఏ సంగతైనా ఎవరెన్నాళ్లు గుర్తుంచుకుంటారు? ఒప్పుకుని విడిచిపెడితే! ఆ తర్వాతి దినాల్లో ఎవరైన దాన్ని గుర్తుచేస్తూ తప్పుపట్టే అవకాశమే ఉండదు. అదే ఒప్పుకోకుంటే మాత్రం దాన్నే ఎత్తి చూపుతూ ఆయన ప్రజా జీవనంలో ఉన్నంత వరకు ఆయన్ని విమర్శించే అవకాశం ఉంటుంది. అది తప్పు ఒప్పుకోకపోవడం వల్ల తనను విమర్శించే అవకాశాన్ని ఇతరులకు ఆయనే ఇస్తున్నట్లు కాదా?

విజయప్రసాద్ రెడ్డి ప్రమేయం లేకున్నా అనవసరంగా, బుద్ధిహీనంగా ఆయన్ని ఈ వివాదంలోకి ఎంత లాగి పెద్దతప్పే చేసారు ప్రదీప్ కుమార్ అన్న చర్చలు ఊపందుకున్నాయి. అవును మరి, బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు 'యేసు'లో ఉన్నాయన్నది పరిశుద్ధ గ్రంథ సాక్ష్యం. అవి లేకుంటే ఎవరి జీవితమైనా ఏ విధంగా వీధిన పడుతుందన్న దానికి నేడు ప్రదీప్ కుమారే ఓ సాక్ష్యం. యేసు (వాక్యం) లేని జీవితాలు ఎలా అవుతాయన్న దానికి నిలువెత్తు నిదర్శనం ప్రదీప్ కుమార్ జాగ్రత్త అని గారడీలతో అమాయకుల్ని బురిడీకొట్టిస్తూ, అడ్డంగా డబ్బు సంపాదిస్తున్న వారిని హెచ్చరిస్తున్నారు వాక్యంలో పట్టున్నవారు.

ఇప్పుడు ప్రదీప్ కుమార్ వంతు. ఇక మిగతా గారడీగాళ్ల వంతు ఎప్పుడు? వారి భరతం యేసు పట్టేదెప్పుడు? అని ఎదురు చూస్తున్నారెందరో క్రైస్తవులు. **'జీవముగల దేవునిచేతుల్లోపడుట భయంకరము'** అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని చూపుతూ అటువంటి మోసగాళ్లను హెచ్చరిస్తున్నారు వాక్యంలో పట్టున్నవారు. జాగ్రత్త సుమా! **( మిగతా తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)**




## వాల్తేర్ సెమెట్రీ బోర్డుకు సియం అభయం!

**(మొదటి పేజీ తరువాయి)** అదే రోజు సాయంత్రం ప్లకార్డుల ప్రదర్శనతో నగరంలోనే ఉన్న సియం




చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు.. కలిసారు. సియం తమతో మాట్లాడి, తగిన ఏర్పాట్లు చూడమని కలెక్టరుకు చెప్పారని బోర్డువారు, వెళ్లిన క్రైస్తవులు చెప్పుకొచ్చారు.

వాల్తేర్ సెమెట్రీ బోర్డు అధ్యక్షులైన రెవ.జార్జిచీడి పట్టువదలని ప్రయత్నానికి దేవుని దీవెన లభించిందని ఈ సంఘతులు విన్న పలువురు క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 'ఏపి క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' వ్యవస్థాపకులు మరియు స్టేట్ కన్వీనర్ అయిన ఆలీవర్ రాయి, విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులైన రెవ.విల్సన్‌బాబు, పాస్టర్ జోసఫ్ ప్రకాశ్, పాస్టర్ శివ శంకర్ లాజరస్ (యాసిడ్ శివ) తదితరులెందరో పాల్గొని సెమెట్రీబోర్డు వారికి అండగా నిలిచారు. అందరికీ బోర్డు అధ్యక్ష కార్యదర్శులైన రెవ.జార్జి చీడి, రెవ.గొంపాన మాత్యూ పీటర్ మరియు బోర్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏం జరగనుందో.. స్థలమెప్పటికి దక్కనుందో వేచి చూడాల్సిందే!



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.